నేడు ప్రజా ఫిర్యాదుల వేదిక

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్‌లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి తెలుసుకోవాలంటే 1100 నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి సోమవారం నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడేనా?

- కార్పొరేట్‌కు ధీటుగా దిద్దుతామంటున్న ప్రభుత్వం
- క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు
- 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

ఎచ్చెర్ల ప్రభుత్వ పాఠశాల

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లాలో ప్రభుత్వ రంగ నిర్వహణలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు 2638 ఉండగా, 170740 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రైవేట్ నిర్వహణలో 396 పాఠశాలలో 10,3973 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో గత ప్రభుత్వం నాడు-నేడు కింద రూ.80 లక్షలు నుంచి రూ.20 లక్షలు వరకు రెండు విడతల్లో మంజూరు చేసింది. అప్పటి పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిలిపివేసింది. ప్రస్తుతం రెండో విడతలో మంజూరు చేసిన పనులు సుమారు 550 పాఠశాలల్లో నిలిచి పోయాయి. పస్తుతం పనులకు టెండర్లు వేయడం, స్కూల్ కమిటీలకు అప్పగించకపోవటం వల్ల నిర్మాణంలో ఉన్న పనులు పాడవుతున్నాయి. పాఠశాల భవనాలు నిర్మాణంలో రాజకీయ జోక్యం సమస్యగా మారింది. మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

జిల్లాలోని 30 మండలాలు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ, ఇచ్ఛాపురం, ఆమదలవలస, పలాస నగరపాలక సంస్థలు మొత్తం ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 9,423 మంది ఉపాధ్యాయులు ఉండగా, 767 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాస్తవంగా పాఠశాలల్లో విద్యార్థులు తగ్గుతున్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉంది. మరోపక్క నూతన విద్యావిధానం-2020 అమలు చేస్తే అనేక మంది కొత్త ఉపాధ్యాయులు అవసరమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మెరిట్ విద్యార్థులను సైతం ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు తగ్గించి తీసుకుపోతున్నారు. ఇది ప్రైవేట్ విద్యా సంస్థలు బలోపేతం, ప్రభుత్వ పాఠశాలలు బలహీణ పడటానికి దోహదపడుతుంది.

గతంలో జగనన్న గోరు ముద్దను ప్రస్తుత కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంగా నిర్వహిస్తుంది. 2561 పాఠశాలల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు. 1,53,801 మందికి ఈ పథకం వర్తిస్తుంది. ప్రభుత్వ లెక్కల మేరకు 97.84 శాతం మంది భోజనం చేస్తున్నారు. వాస్తవంగా చాలా మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయకుండా ఇళ్లకు వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనం అమల్లో సన్నబియ్యం వినియోగంతో పాటు, మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం అమ్మకి వందనం అమలు చేయలేదు. ఈ విద్యా సంవత్సరంలో అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే అర్హత గల అందరికీ వర్తింపజేయనున్నట్లు చెప్పారు. అన్ని యాజమాన్య పాఠశాలలకు అందజేయడం వల్ల ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలలకు ప్రయోజనం ఉండదు. మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు కీలకం.

ఫలితాలు పరిశీలిస్తే...

2021-22	67.26 శాతం
2022-23	72.26 శాతం
2023-24	86.69 శాతం
2024-25	82.41 శాతం

మరో పక్క ప్రభుత్వ పాఠశాల్లో పాఠశాలలు ప్రారంభం నాటికి పుస్తకాలు చేడం లేదు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభ మవుతుంది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు 1 నుంచి 7వ తరగతి వరకు 758654, 8 నుంచి పదో తరగతి వరకు 8,12,852 పుస్తకాలు అవసరం. ఇంకా కొన్ని పుస్తకాలు రావల్సి ఉంది. అకడమిక్ కాలెండర్, కరిక్యులమ్ పక్కగా కొనసాగాలంటే పుస్తకాలు సకాలంలో అందజేయడం అత్యంత కీలకం.

ప్రమాణాలతో విద్య

ప్రభుత్వ విద్య బలోపేతం లక్ష్యం. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. ప్రైవేట్ పాఠశాతో పోల్చుకుంటే మెరుగైన విద్య అందిస్తాం. విద్యార్థులు పోటీ పరీక్షలు ఎదుర్కునేలా సన్నద్ధం చేసేలా విద్య కొనసాగుతుంది. అత్యుత్తమ ర్యాంకులు సాధన లక్ష్యంగా విద్య ముందుకు సాగుతుంది.

- తిరుమల చైతన్య, డిఇఒ

ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

దద్దరిల్లిన డిఇఒ కార్యాలయం

- వెబ్ కౌన్సెలింగ్‌పై ఉపాధ్యాయులు ఆగ్రహం
- మాన్యువల్ విధానం అమలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

సెకండరీ గ్రేడ్ టీచర్లు, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ మాన్యువల్‌గా చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం డిఇఒ కార్యాలయాన్ని ముట్టడించారు. మాట తప్పవద్దు... మడమ తిప్పవద్దు అంటూ ఉపాధ్యాయుల నినాదాలతో ఉమెన్స్ కాలేజీ రోడ్డు దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ నాయకులు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ గతంలో మాన్యువల్ కౌన్సెలింగ్‌కు మాట ఇచ్చి... ఇప్పుడు వెబ్ కౌన్సెలింగ్ అంటూ మాట మార్చడం సరికాదన్నారు. సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్న ఎస్‌టిటి ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ చాలా ఇబ్బందికరమని, వేలాదిగా ఆప్షన్స్ పెట్టుకోవడం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాలు ఏవి ఇవ్వకపోయినా ఉపాధ్యాయ సంఘాలు సంయమనం పాటిస్తున్నాయని, కానీ, ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఇటువంటి మానసిక సంఘర్షణకు ఉపాధ్యాయులను గురి చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ ప్రారంభం కాకముందే ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని తప్పుబట్టారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు తంగి మురళి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలకు ముందు హామీ ఇచ్చి తర్వాత మండల కేంద్రాలకు వచ్చి వెబ్ ఆప్షన్లు పెట్టుకోమనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎపిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ మాట్లాడుతూ బదిలీల ప్రక్రియకు ముందు ప్రభుత్వం మాన్యువల్‌గా బదిలీలు చేస్తామని హామీ ఇవ్వడంతో పరిష్కారాన్ని లభించిందని భావించామన్నారు. కానీ, చివర్లో వెబ్ కౌన్సెలింగ్ అని ప్రకటించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఐక్యవేదిక సంఘ నాయకులు ఎల్.బాబూరావు, సిహెచ్.రవీంద్ర, జి.గిరిధర్, పి.అప్పారావు, జి.రమణ, బి.వెంకటేశ్వర్లు, కె.సోమేశ్వరరావు, బి.రమేష్, బోనెల రమేష్, జి.గోపాలరావు, హనుమంతు అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

సిరిమానుకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎస్‌పి కె.వి.మహేశ్వర్ రెడ్డి

మాట్లాడుతున్న ఎస్‌పి, జెసి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం పట్టణంలో పాతశ్రీకాకుళంలో ఈ నెల 10న పెద్దమ్మతల్లి, నుకాలమ్మ తల్లి సిరిమాను ఉత్సవం ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు, బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. రూట్ మ్యాప్, బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు తదితర ఏర్పాట్లను జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మావూరు వీధి, కలెక్టర్ బంగ్లా, హరిజన వీధి, బాదుర్లపేట, కొత్తపేట, కునకుపేట, దండి వీధి, దేశర్ల వీధి, నక్క వీధుల్లో పెద్దమ్మతల్లి, నుకాలమ్మ తల్లి సిరిమాను ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్, నక్క వీధి, సంతోషి మాత ఆలయం, కలెక్టర్ బంగ్లా, తదితర రోడ్డు మార్గాల్లో కాలినడకన సందర్శించి యాత్రికుల దర్శనం, క్యూలైన్స్, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించయారు. సిరిమాను వెళ్లే రహదారి మార్గాన విద్యుత్ ప్రమాదాలు చోటుచేసు కుండా విద్యుత్‌శాఖాధికారుల సహాయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను బట్టి మున్సిపల్‌శాఖ అధికారులు సమన్వయంతో రోడ్లకు ఇరువైపులా తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

అమ్మవార్ల సిరిమాను తిరిగే ప్రదేశాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆలయం లోపల, క్యూలైన్ల వద్ద, ముఖ్య కూడళ్ల వద్ద, సిరిమాను తిరిగే ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలన్నారు. సిరిమాను కార్యక్రమాన్ని, తిరిగే ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాలు ఉపయోగించి యాత్రికుల రద్దీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సిరిమాను తిరిగే ప్రదేశాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుం డా కమాండ్ కంట్రోల్ నుంచి పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారుల ను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జనసంచారం ఎక్కువగా ఉంటుందని, సిరిమా ను వీక్షించేందుకు యాత్రికులు గుంపులుగా తరలివచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రజలందరూ రహదారి మార్గాలు సులువుగా తెలుసుకునేలా ఉండేలా సూచిక బోర్డులు, పోలీస్ సిబ్బందితో ప్రచారం చేస్తూ... సూచనలు, హెచ్చరికలు తెలపాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్శనలో ఆర్‌డిఒ సాయి ప్రత్యూష డిఎస్‌పి వివేకానంద, సిఐలు పైడిపు నాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

కరోనాపై అప్రమత్తం

డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.అనిత

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

డాక్టర్ అనిత, డిఎంహెచ్‌ఒ

కరోనాపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.అనిత ఆదివారం వెల్లడించారు. దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు విస్తరిస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులను అప్రమత్తం చేశామన్నారు. జిల్లా వ్యాప్తింగా అమ్మవారి సిరిమాను ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజలందరూ కరోనా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ప్రజలు భయాందోళనకు గురికావద్దని, ప్రతి ఒక్కరూ మాస్కులు ధరిస్తూ సమూహాలుగా ఉండరాదని పేర్కొన్నారు. చేతులు తరచుగా సబ్బుతోను, శానిటైజర్‌తోను శుభ్రం చేసుకోవాలన్నారు. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి రుమాలు అడ్డుపెట్టుకోవాలని సూచించారు. కోవిడ్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు శ్రీకాకుళం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (రిమ్స్), రోగోలు జెమ్స్‌లో ఉచితంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనుమానిత లక్షణాలైన జ్వరం, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి వాసన కోల్పోవడం, తలనొప్పి, జలుబు, నీళ్ల విరోచనాలు తదితర లక్షణాలు ఉన్న కోవిడ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. 60 ఏళ్ల దాటిన వృద్ధులు, ఐదేళ్లలోపు పిల్లలు, గర్భిణులు అవసరమైతేనే ఇంటి నుంచి బయటికి రావాలని సూచించారు.

ఎపిఇఎపి సెట్‌లో 6,402 మంది అర్హత

ప్రజాశక్తి- జిల్లా విలేకరుల యంత్రాంగం

ఎపిఇఎపి సెట్ పరీక్షల ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. జిల్లా నుంచి ఇంజినీరింగ్ విభాగంలో 9434 మంది దరఖాస్తు చేసుకోగా, పరీక్షకు 9,062 మంది హాజరయ్యారు. 6,402 మంది ఉత్తీర్ణత సాధించారు. వ్యవసాయ విభాగంలో 3,864 దరఖాస్తు చేయగా, 2933 మంది హాజరయ్యారు. 2,556 ఉత్తీర్ణత సాధించారు. నరసన్నపేటకు చెందిన ధర్మాన జ్ఞానరుత్విక్ సాయికి ఎపిఇఎపి సెట్ -2025లో 9వ ర్యాంకు వచ్చింది. ఈ విద్యార్థికి జెఇఇ అడ్వాన్స్‌డ్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకు, ఒబిసిలో 1వ ర్యాంకు వచ్చింది. ఎపిఇఎపి సెట్‌లో సైతం సత్తాచాటాడు. ఈ విద్యార్థి విజయవాడ శ్రీచైతన్యలో ఇంటర్మీడియట్ చదివాడు. తల్లిదండ్రులు శంకరనారాయణ, లత ఇద్దరూ ఉపాధ్యాయులు, ముంబాయి ఐఐటిలో సిఎస్ఇలో ఇంజినీరింగ్ లక్ష్యంగా చెప్పాడు.

జ్ఞానరుత్విక్ సాయికి స్వీట్ తినిపిస్తున్న తండ్రి శంకర నారాయణ

ఎచ్చెర్ల మండలం అల్లినగరానికి చెందిన బుడుమూరు విక్రం రాజా ఇంజినీరింగ్‌లో 21వ ర్యాంకు సాధించారు. జెఇఇలో అడ్వాన్స్‌డ్‌లో జాతీయ స్థాయిలో 216, ఒబిసి కేటగిరిలో 30 ర్యాంకు సాధించాడు.

నరసన్నపేటకు సూరపు ఝాన్సీలక్ష్మి స్మృతి వ్యవసాయ విభాగంలో 11వ ర్యాంకు సాధించింది. నీట్ ఫలితాలు కోసం నిరీక్షిస్తుంది.

కాశీబుగ్గకు చెందిన లకినాన శ్రీకర్ కాశ్యప్ వ్యవసాయ విభాగంలో 133 ర్యాంకు సాధించారు.

సంతబొమ్మాళి బోరుభద్రకు చెందిన మణిపాత్రుని వినయ్ కుమార్‌కు ఇంజినీరింగ్ విభాగంలో 535వర్యాంకు వచ్చింది.

ఇచ్ఛాపురం ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థిని బచ్చు అంజన రాష్ట్రస్థాయిలో 1036 ర్యాంక్ సాధించింది. అంజన తండ్రి శంకరరావు స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తుంటారు. ప్రిన్సిపాల్ జోరు శేఖర్, డైరెక్టర్లు ఎస్.వి.రమణ, రాజేంద్రప్రసాద్, కామేష్‌లు అభినందించారు.

సరుబుజ్జిలి మండలంలోని పురుషోత్తపురం పంచాయతీ సీతారాం నగర్ కాలనీకి చెందిన సనపల వెంకట సాయిశ్రీ నివాస్ 17వ ర్యాంకు సాధించాడు. ఈయన తండ్రి అప్పలనాయుడు ప్రభుత్వ అధ్యాపకులు.

హామీల అమలు విఫలం

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాశక్తి- పాతపట్నం

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు అన్యాయం జరుగుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' వంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వైసిపి రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆడబిడ్డ నిధి' పథకం పేరుతో మహిళలను మోసం చేశారన్నారు. సంవత్సరానికి రూ.18 వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఈ పథకానికి సమాధి కట్టారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన వైఎస్ఆర్ ఆసరా, అమ్మఒడి వంటి పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా ఎన్నికల్లో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీలతో పాటు 143 వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. పిల్లలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలుతో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలు, బాలికలు, దళితులకు రక్షణ కరువైందని అన్నారు.

'అల్లు'కున్న నిర్లక్ష్యం

ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ అల్లుకున్న తుప్పలు, మొక్కలు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని నెలవంక ఎస్‌సి వీధి సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ గుబురు చెట్లు, తీగజాతి మొక్కలతో అల్లుకుపోయింది. మరికొద్ది రోజులు ఆగితే అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న విషయం కూడా ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుకు ఆనుకుని ఉండడం, పిల్లలు అదే ప్రాంతంలో ఆటలు ఆడుకోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత సిబ్బందికి సమాచారం అందించినా ఫలితం లేదని వారు వాపోతున్నారు. ఇప్పుడిక వర్షాలు మొదలవడంతో పరిస్థితి మరింత ఇబ్బందిగా మారుతుందని స్థానికులు భయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు అల్లుకున్న మొక్కలు, పొదలు తొలగించి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని ఎస్సి వీధి వాసులు కోరుతున్నారు.

పశుపోషణకు ప్రాధాన్యం

- ఉపాధి హామీతో పశుసంవర్థకశాఖ అనుసంధానం
- జెడి రాజగోపాలరావు

ప్రజాశక్తి- కాకుళం సిటీ

జిల్లాలో పశుపోషణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి కంచరాపు రాజగోపాలరావు చెప్పారు. పశు సంవర్ధకశాఖలో వస్తున్న మార్పులు, పాధ్రాన్యత, ఉపాధి హామీ చట్టంతో అనుసంధానం వంటి అంశాలను వివరించారు. గ్రామస్థాయిలో మెరుగైన పశువైద్యం లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం పాడి ఆవులు పెంపకానికి పాధాన్యత పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకంటే ఆదాయం పెరుగుతుందని అన్నారు. దాణా, పశుగ్రాసం సాగులకు ముందుకు రావాలని అన్నారు. అన్ని పశు వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నట్లు చెప్పారు. ముఖాముఖిలో భాగంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు.

? ప్రస్తుతం పశుసంవర్ధకశాఖలో ఎటు వంటి మార్పులు వస్తున్నాయి?

జవాబు పస్తుతం పశుసంవర్ధకశాఖలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అనుసంధానం చేశాం. కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుడ్కర్ సూచనలు పాటిస్తున్నాం. పశుగ్రాసం సాగు, నీటి కుండీలు నిర్మాణం, గోకులాలు నిర్మాణం వంటివి ఉపాధి హామీలో అమలు చేస్తున్నాం. భవిష్యత్‌లో పశుపోషణలో ఉపాధి హామీ కీలకంగా మారనుంది. పశుపోషకులు గోకులాలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పతకాలు సద్వినియోగం చేసుకుని పాడి రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి.

? పాడి రైతులకు అమలు చేస్తున్న రాయతీలు?

పాడి రైతులకు 50 శాతం రాయతీపై దాణా అమలు చేస్తున్నాం. రెండు ఆవులు, ఒక దూడ ఉన్న పశుపోషకులు దాణా తీసుకునేందకు అర్హులు. దాణా బస్తా రూ.1100 కాగా, రూ.550కి అందజేస్తున్నాం. నెలకు మూడు బస్తాలు ఇస్తున్నాం. అర్హత గల రైతులు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దాణా తీసుకోవడం వల్ల చాలావరకు పశుపోషకులకు ఆర్థికభారం తగ్గుతుంది.

? వైద్య శాలు భవనాలు, మరమ్మతులకు తీసుకుంటున్న చర్యలు?

జిల్లాలో 153 వైద్యశాలలు, డిస్పెన్సరీలు మరమ్మతులకు సంబంధించి రూ.13.03 కోట్లతో ప్రతిపాదనలు అందజేశాం. బెల్లపడ ఆస్పత్రికి రూ.36.95 లక్షలు కేటాయించాం. త్వరలో నిర్మిస్తాం. అనుమతులు కోసం నిరీక్షిస్తున్నాం. ఉపాధి హామీ మెటీరియల్ కంపోనెంట్ నిధులతో భవనాలు నిర్మాణాలకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పశువుల ఆస్పత్రిల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం.

? సీజనల్ వ్యాధులపై తీసుకుంటున్న చర్యలు?

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు 90 శాతం పూర్తిచేస్తాం. జిల్లాలో మొత్తం పశువులు 4,97,734 ఉన్నాయి. గొర్రెలు, మేకలకు 92 శాతం వ్యాక్సిన్లు పూర్తి చేశాం. సీజనల్‌గా గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించి టీకాలు వేస్తున్నాం. శిరాలు వల్ల స్థానికంగా వైద్య సేవలు లభిస్తున్నాయి.



? నీటితొట్టెలకు ఎటు వంటి ప్రాధాన్యత నిస్తున్నారు?

నీటి వసతి ఉన్న పాంతాల్లో నీటితొట్టెలు నిర్మిస్తున్నాం. జిల్లాలో 918 లక్ష్యం కాగా, 811 మంజూరు చేశాం. 482 తొట్టెలు నిర్మించాం. 107 చోట్ల నీటి వసతి సమస్య ఉంది. నీటి వసతి ఉంటేనే తొట్టెలు ఉపయోగపడతాయి. ఈ శాశ్వత నిర్మాణాలు వల్ల పశుపోషకులకు ఎంతో లాభం చేకూరుతుంది. ప్రధానంగా వేసవిలో ఎంతో ప్రయోజనం. చాలా గ్రామాలకు ఈ తొట్టెలు ఉపయోగ పడతున్నాయి. ప్రభుత్వం సైతం ఈ నిర్మాణాలకు ప్రాధాన్యత నిస్తుంది.

? పశు గ్రాసం సాగుకు ఇస్తున్న ప్రాధాన్యం?

బహుల వార్షిక పశుగ్రాస పథకంలో పశుగ్రాస సాగుకు ప్రాధాన్యత నిస్తు న్నాం. సాగులో రెండేళ్లలో పెట్టబడి భరిస్తాం. జిల్లాలో 2500 ఎకరాలు పశుగ్రాసం సాగు లక్ష్యం కాగా, 500 ఎకరాల్లో సాగుకు కొత్తగా గుర్తించాం. ఆసక్తిగల పాడి రైతులు దరఖాస్తు చేసుకోవాలి. పశు గ్రాస విత్తణాలు అందజేయడంతో పాటు, రెండేళ్ల పాటు సాగు ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది.

? మందుల సరఫరా ఎలా ఉంది?

పశువైద్యానికి అవసరమైన మందులు అన్ని ఆస్పత్రుల్లో ఉన్నాయి. ఇండెంట్ మేరకు మందులు సరఫరా చేస్తున్నాం. సీజనల్ వ్యాధులకు ప్రత్యేక టీకాలు అందజేస్తున్నాం. పశువులకు వచ్చే వ్యాధుల ను బట్టి ప్రభుత్వం మందులు సరఫరా చేస్తుంది.

IN THE HONOURABLE COURT OF THE 3RD ADDITIONAL DISTRICT FAMILY COURT JUDGE AT SRIKAKULAM
F.C.M.O.P. 23 /2025

Between:-
Chapala Gowriswari @ Chilakamma .....Petitioner
And:-
Tamire Siva Kumar .....Respondent

To,
Respondent:- Tamire Siva Kumar, S/o Vivekanandh aged about 40 years, Private employee, resident of Door No 1-76, Pedda Tamarapalli village, Nandhigam Mandal, Srikakulam District.

NOTICE

It is to inform you that the above matter stands posted to on 16-06-2025 for your appearance. Hence you have to appear before the Honourable court on **16-06-2025 at about 10.30 AM.,** as in person or through an advocate without fail,otherwise the matter will be decided in your absence.

// By order of the Honourable court//

P. HARSHAVARDANA
ADVOCATE
SRIKAKULAM, CELL 9515975111.

మెమెంటోను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

ప్రతిభ విద్యార్థులకు ప్రోత్సాహం

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్రతిభ విద్యార్థులను మనమంతా ప్రోత్సహించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన 2024-25 పదో తరగతిలో 550 పైబడి మార్కులు సాధించిన పద్మశాలి బాల, బాలికలకు ప్రతిభ పురస్కారాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టే ఫలని, కష్టపడితేనే, ఫలితం వస్తుందని, ప్రతిభగల విద్యార్థులకు ఇటువంటి అవార్డుల ప్రధానోత్సవాలను నిర్వహించి ప్రోత్సాహం ఇవ్వడం బాధ్యత అని అన్నారు. వారి ప్రతిభను గుర్తించి, వెన్ను తట్టి ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో మరింత పట్టుదలతో చదివి భావితరానికి స్ఫూర్తిప్రదాతలుగా నిలుస్తారన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో నిలవాలని, తల్లితండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. కళాశాలలో గురువులు చెప్పిన సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. కళాశాలకు, జిల్లాకు, తల్లితండ్రులకు మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చి ఊహకందని ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, ట్రాఫిక్ సిఐ నాగరాజు, మాజీ కౌన్సెలర్ పాండ్రంగి శంకర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పారా స్పోర్ట్స్ చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- నరసన్నపేట

వికలాంగ క్రీడాకారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యాన చేపట్టిన పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర నరసన్నపేట చేరుకుంటుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. స్థానిక కత్తిరివానిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికలాంగులకు జిఒ నంబరు, 4 ద్వారా 3 శాతం ప్రభుత్వ ఉద్యోగాలకు రాతపరీక్ష లేకుండా నేరుగా పారా క్రీడలు ఆడేందుకు అవకాశం కల్పించామన్నారు. కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి, విజయనగరం గౌరవాధ్యక్షులు కె.దయానంద్, విశాఖపట్నం గౌరవాధ్యక్షులు డాక్టర్ శీతల్ మదన్, యాత్రకు ట్రైన్ ట్రెస్టు కో-ఆర్డినేటర్ సురేష్, పారా నేషనల్ మెడలిస్టు రమణమూర్తి, అచ్యుతరావు, నేషనల్ స్విమ్మర్ రవికుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

రైల్వేజోన్ ఇచ్ఛాపురం వరకు పొడిగించాలి

ఇచ్ఛాపురం : రైల్లేజోన్ విశాఖపట్నం నుంచి ఇచ్ఛాపురం వరకు పొడిగించాలియని రైల్వే సాధన సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఇచ్ఛాపురం వరకు పొడిగించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. దీంతోనివల్ల కంచిలి, బారువా స్టేషన్లు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

షైనింగ్ స్టార్ 'అభిజిత్'

ప్రజాశక్తి- కవిటి

అభిజిత్

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 587 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జల్లు అభిజిత్ షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిత్రి ఈశ్వరరావు తెలిపారు. జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో సోమవారం జరిగే కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అభిజిత్‌కు ఈ అవార్డు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, ముత్యాలపేట పూర్వ ప్రధానోపాధ్యాయురాలు జి.శాంతి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిరంజీవమ్మ, ఉపాధ్యక్షులు మాధవరావు, ఉపాధ్యాయులు ఆనంగి నాగేశ్వరరావు, నాగమణి, అప్పలరాజు, కృష్ణ, సింహాచలం, కె.రామకృష్ణ, మొర్రి గోపి, గ్రామ పెద్దలు అభిజిత్‌కు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా అభిజిత్ విజయంలో ఆహారం శ్రమించిన తల్లిదండ్రులు జల్లు జయప్రకాష్, నవీనలను ప్రత్యేకంగా అభినందించారు.

మాట్లాడుతున్న విప్ అశోక్

వేడుకగా ధ్వజ స్తంభం ప్రతిష్ట

కవిటి: మండలంలోని కుసుంపురంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకగా ముగిశాయి. ఈ మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన హరికథ గానాలు, చెన్నై సంగీత కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన భరతనాట్యం, మృదంగ విన్యాసాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జనసేన ఇచ్ఛాపురం ఇన్‌చార్జి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు తదితరులు శనివారం రాత్రి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు బొంతలకోటి కృష్ణారావు, అతని కుమారులు బొంతలకోటి గోపాలకృష్ణ, బొంతలకోటి సత్యవరప్రసాద్ వీరిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

టెక్కలి జిల్లా ఆస్పత్రిలో కోవిడ్ వార్డు ఏర్పాటు

టెక్కలి రూరల్: కోవిడ్ ప్రభావం కనిపిస్తుండడంతో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. దీంతో టెక్కలి జిల్లా ఆస్పత్రిలో కోవిడ్ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ బొడ్డేపల్లి సూర్యారావు తెలిపారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ నిల్వలు, మెడికల్ కిట్లు, బెడ్లు తదితర అంశాలపై డిసిహెచ్ఎస్ కళ్యాణ్‌బాబుకు నివేదిక అందజేస్తామని అన్నారు.



ఏర్పాటు చేసిన కోవిడ్ వార్డు

విద్యా వ్యవస్థ నిర్వీర్యం

వైసిపి సమన్వయకర్త రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బొడ్డేపల్లి పేటలో ఉన్న వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో 290 ప్రైమరీ స్కూల్స్ ఉండగా వాటిలో 248 పాఠశాలలను ఫౌండేషన్ స్కూల్స్‌గా మార్చేశారని, 3, 4, 5 తరగతులను ఆ పాఠశాలల నుంచి తొలగించి 1, 2 తరగతులు మాత్రమే ఉండేలా ఈనెల 11 నుంచి అమల్లోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. 333 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉండగా వాటిలో 93 పాఠశాలలను ప్రైమరీ లేదా మోడల్ ప్రైమరీ స్కూల్స్ గా మార్చేశారని, ఈ పాఠశాలల్లో 6, 7, 8 తరగతులను తొలగించేశారని, ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎక్కడికి పోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో నాలుగు మండలాలు మున్సిపాలిటీలో 22 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉండగా పొందూరు మండలంలోని బురిడీ కంచరాం కొంచాడ పాఠశాలను మాత్రమే ఉంచి మిగిలిన 20 పాఠశాలలను ప్రైమరీ పాఠశాలలుగా మార్చేశారని అన్నారు. 220 ప్రైమరీ పాఠశాలలు నియోజకవర్గంలో ఉండగా 46 ప్రైమరీ పాఠశాలలను ఎత్తేసి ఫౌండేషన్ స్కూల్స్ గా మార్చేశారని తెలిపారు. ఆమదాలవలస మండలంలో 52 ప్రైమరీ స్కూల్స్ ఉండగా 13 స్కూల్స్‌ను ఎత్తేసి ఫౌండేషన్ స్కూల్స్‌గా మార్చేశారని, మున్సిపాలిటీలో 27 స్కూల్స్ ఉండగా ఐదు స్కూళ్లను ఫౌండేషన్ స్కూల్స్‌గా పొందూరులో 45 ప్రైమరీ స్కూల్స్ ఉండగా 13 స్కూల్స్‌ను, బూర్జలో 45 స్కూల్స్ ఉండగా 14 స్కూల్స్‌ను, సరుబుజ్జిలిలో 44 ప్రైమరీ స్కూల్స్ ఉండగా మూడు స్కూల్స్‌ను తొలగించి ఫౌండేషన్ స్కూల్స్‌గా మార్చేశారన్నారు. ఈ పాఠశాలల్లో 3,4, 5 తరగతులను తొలగిస్తారని ఆ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు కొంత దూరంలో ఉన్న పాఠశాలలకు విద్య కోసం వెళ్లాలని, ఎలా వెళ్లగలరని, పేద విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిందేనా అని రవికుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు పథకం కింద పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యను బలోపేతం చేశారన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల పరిస్థితిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామ్, మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవికుమార్

నేటి నుంచి ఎపిపిజి సెట్ పరీక్షలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రాష్ట్రం యూనిట్‌గా 17 విశ్వ విద్యాలయాల్లో ప్రవేశానికి నిర్వహించ నున్న ఎపిపిజిసెట్ -2025 పరీక్షలు ఈ నెల 9 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. అన్‌లైన్‌లో ఈ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో చిలకపాలేలోని శివానీలో 1539, నరసన్నపేట కోర్ టెక్నాలజీస్‌లో 224 మంది పరీక్ష రాయనున్నారు. ఈ ర్యాంకుల ఆధారంగా విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు కల్పిస్తారు. జిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో సైతం పిజి సెట్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

ఒత్తిడిని జయించవచ్చు

ప్రజాశక్తి- టెక్కలి

ఒత్తిడిని జయించే ఏకైక ఆయుధం యోగా అని నౌపడ ఆయుష్ వైద్యులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం యోగాంధ్ర 2025 ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా వంటి సాధన వల్ల అనేక రుగ్మతలను పారద్రోలవచ్చునని అన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ డిప్యూటీ ఎస్ఒ పి.సి.నంద, యోగా కేంద్ర నిర్వాహకులు గేదెల చంద్రశేఖర్, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు జి.వి.రెడ్డి మస్టారు, బొడ్డ అయ్యబాబు, కోరాడ మోహనరావు, హరిశ్చంద్రరావు పాల్గొన్నారు.

పిజి కోర్సులు ఏర్పాటు

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది విద్యాసంవత్సరం నుంచి పిజి కోర్సులు ఏర్పాటు చేయనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు ఏర్పాటుకు కమిషనర్‌ని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పిజి కంప్యూటర్ సైన్స్ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు మెదటి విడతగా మంజూరైనట్లు తెలిపారు. అర్హత ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు.

ఆరోగ్యంగా జీవిద్దాం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మన గ్రామాలు, మన పట్టణాలు శుభ్రంగా ఉండడం మనందరి బాధ్యతని, ప్రతిఒక్కరూ వారి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా అన్నారు. మండల కేంద్రంలో స్వచ్ఛాంధ్రాలో భాగంగా ఆదివారం డ్రెయినేజీల నుంచి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభ్రతే ఆరోగ్యానికి తొలి అడుగని, వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్‌లను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చింతల అప్పారావు పాల్గొన్నారు.

పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

విద్యార్థులకు సిస్టరత్న అవార్డులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లాలో శిష్టకరణ కుల విద్యార్థులందరు మంచి ఫలితాలు సాధించి సమాజంలో గౌరవం పొందాలని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలిమహంతి ఉమా మహేశ్వరరావు అన్నారు. ఆదివారం శిష్టకరణ సంఘం భవనంలో జరిగిన జిల్లా సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సాహస్తూ విద్యార్థులకు ఈ సిస్టరత్న అవార్డులను అందజేస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు వివరించారు. అవార్డు గ్రహీతలకు విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఎ. కనకరాజు రూ.వెయ్యి చొప్పున నగదు పారితోశకం అందించారు. కార్యక్రమంలో విశ్రాంత డిఇఒ బి.మల్లేశ్వరరావు, జిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి సదాశివుని కృష్ణ, జిల్లా సంఘం నాయకులు బి.రామచంద్రరావు, అర్విన్ శర్మ వినోద్, బివిఎస్ఎన్ మూర్తి, కె.వి రమణమూర్తి, ఎస్.వెంకటేశ్వరరావు, ఉరిటి కిరణబాబు, శ్రీనివాస పట్నాయక్, సదాశివుని రాంబాబు, బి.శివప్రసాద్, ఎన్.హరి ప్రభాకర్, పి.శ్రీరాంకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న సంఘ ప్రతినిధులు

చినుకు పడితే చెరువే

లావేరు జెడ్‌పి పాఠశాల సమీపంలో ప్రమాదకరంగా నిల్వ ఉన్న వర్షపునీరు

ప్రజాశక్తి- లావేరు

చిన్న చినుకులు పడినా అక్కడ ఆ రహదారి చెరువును తలపిస్తుంది. దీంతో వాహనదారులు ఆదమరిస్తే ఆపదలో పడిపోయినట్లే. ఇది ఎక్కడో కాదు మండల కేంద్రం సుభద్రపురం, చీపురుపల్లి రహదారిలోని జెడ్‌పి పాఠశాల సమీపంలో చోటుచేసుకున్న సమస్య. ఇటీవల పాఠశాల వద్ద రక్షణ గోడ నిర్మాణం పనులు జరిగాయి. రోడ్డు ప్రక్కన ఆర్ అండ్‌బి ఆధ్వర్యంలో నిర్మించిన కాలువ పూడికపోవడంతో చిన్నపాటి వర్షం వచ్చిన రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో చెరువును తలపిస్తుంది. దీంతో అటుగా వెళ్లే వాహనాలు ప్రమాదపుటంచున పడుతున్నారు. ఇప్పటికే పలువురు దిచక్ర వాహనాలు బోల్తాపడి గాయపడ్డారు. ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి రహదారిపై నీరు నిల్వ లేకుండా బయటకు పంపే ఏర్పాట్లు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదపుటంచున ట్రాన్స్‌ఫార్మర్

ప్రమదపుటంచున ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి- పాతపట్నం

తొలకరి తొందరగా రావడంతో పాతపట్నం మండలంలో గత నెల రోజులుగా వర్షాలు విపరీతంగా కురుస్తున్నాయి. ఈ ఈదురు గాలులకు, వర్షాలకు మండల పరిధిలోని బలహీనమైన విద్యుత్ స్తంభాలు నేలకు వాలి ప్రమాదానికి ప్రయాణ మార్గాలులా దర్శనమిస్తున్నాయి. మండలంలోని బడ్డుమర్రి పంచాయతీ నుంచి రాజన్నపేట, కొత్తూరు, ఆంపురం గిరిజన గ్రామాలకు వెళ్లే రహదారిలో కనిపిస్తున్న చిత్రంలో ఈ విద్యుత్ స్తంభం, దానికి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఆ రహదారి మలుపు వద్ద బాగా వాలి రోడ్డుపై పడిపోయేటట్టుగా ప్రమాదకరంగా కనిపిస్తోంది. మరి కొంచెం గట్టిగా వీచే గాలులకు విద్యుత్ స్తంభం ట్రాన్స్‌ఫార్మర్‌తో సహా రహదారిపైన అడ్డంగా పడిన ఆ రహదారికి, ఈ రహదారి గుండా ప్రయాణించే మనుషులకు, వాహన చోదకులకు తగిలి పెను ప్రమాదం సంభవించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంతలా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఇక్కడ పనిచేస్తున్న విద్యుత్ సిబ్బంది మాత్రం దీనిని రోజూ చూస్తున్నా పట్టించకపోవడం చోద్యం. దీనిని గ్రహించిన ఆ పక్క పొలం రైతు తన సొంత డబ్బులతో ట్రాన్స్‌ఫార్మర్ కోసం దిమ్మను ఏర్పాటు చేసిన దానిని కూడా విస్మరించిన విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం విస్పుటంగా కనిపిస్తుంది. మరికొద్ది రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభం నేలకు పడిపోయి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందా? ఏమో అని సమీప గ్రామాల ప్రజలు చాలా భయపడుతున్నారు. నిత్యం ఈ రోడ్డు మీదుగా సమీప గ్రామాల నుంచి ప్రజలు కూలి పనుల కోసం దగ్గర్లో ఉన్న తెంబూరు, టెక్కలి, పాతపట్నానికి ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఏ క్షణాన విద్యుత్ స్తంభం వాలి వారి పైన పడుతుందేమోనని భయాందోళనలతో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పెను ప్రమాదం సంభవించకముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లావేరులో తాండవిస్తున్న అపారిశుధ్యం

- కాలువల్లో పేరుకుపోయిన పూడికలు
- ఇళ్లల్లోకి చొచ్చుకువస్తున్న జలగలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి- లావేరు

ఇంట్లోకి వచ్చేస్తున్న జలగలు

మండల కేంద్రం లావేరు పంచాయతీలో గత కొన్నాళ్లుగా వీధి కాలువల్లో పూడికలు తీయకపోవడంతో అపారశుధ్యం తాండవిస్తుంది. దీంతో కాలువల నుంచి దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లావేరు మెయిన్‌రోడ్డు, శ్రీకాకుళం, చీపురుపల్లి రహదారి ప్రక్కన ఉన్న కాలువల్లో పూడికలు తీయకపోవడంతో మురికి కూపంగా మారి జలగలు, పాములు, దోమలు, ఈగలు వ్యాప్తిచెంది ఇళ్లల్లోకి జలగలు వచ్చి ఇబ్బందులు పెడుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇజ్జు సత్తిబాబు ఇంట్లో జలగలు చొరబడి చిన్న పిల్లల కాలుపై ఎక్కి గాయాలు చేశాయి. రక్తం వచ్చేయడంతో పిల్లలు ఏడవడంతో పెద్దవాళు ఎందుకు పిల్లలు ఏడుస్తున్నారో పరిశీలించగా మూడు జలగలు కాళ్లకు పట్టి రక్తం వచ్చేలా గాయాలు చేశాయి. వెంటనే వాటిని కష్టంగా శరీరం నుంచి వేరు చేసి చిన్న పిల్లలను జలగలు దాడి నుంచి రక్షించారు. లావేరు, లావేటిపాళెం, కేశవరాయపురం, జిజి వలస, వస్త్రపురి కాలనీలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని ప్రజలు వాపోతున్నారు. లావేరు మెయిన్ రోడ్డుకు అనుకుని ఉన్న ప్రధాన కాలువలో గతకొన్నేళ్లుగా పూడికలు తీయకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని సత్తిబాబు, గోవిందమ్మ తదితరులు ఆవేదన చెందుతున్నారు. పలుమార్లు పంచాయతీ పాలకులు, కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లినా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని, జిల్లా అధికారులు స్పందించి కాలువల్లో పూడికలు తొలగించి జలగలు, దోమలు, ఈగలు, పాములు, దుర్గంధపు దుర్వాసన నుంచి విముక్తి చేయాలని కోరుతున్నారు. కొళాయిలు, చేతిపంపులు, వీధి రోడ్లు, పారిశుధ్య పనులు నిర్వహించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

కాలువల్లో పేరుకుపోయిన పూడికలు

మహిళలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- పాతపట్నం

ఇటీవల సాక్షి టివి లైవ్ డిబేట్‌లో అమరావతి వేశ్యల రాజధాని అంటూ రాజధాని నిర్మాణంపైన రాష్ట్ర మహిళలపైన కించపరిచే విధంగా విమర్శలు చేయడంపై తమ మనోభావాలు దెబ్బతిన్నాయని టిడిపి మండల మహిళలు కోరారు. ఈ మేరకు పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. రాజధాని నిర్మాణంపైన, మహిళలపైన ఆరోపణలు చేసిన సాక్షి టివి యాజమాన్యంపైన, కొమ్మినేని శ్రీనివాసరావు, వివిఆర్ కృష్ణంరాజులపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పాతపట్నం తెలుగు మహిళా అధ్యక్షు బంటుపల్లి జయలక్ష్మి, రోహిణి, అనుమంచిపల్లి శ్రావణి తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం సిటీ : సాక్షి ఛానల్ లైవ్ కెఎస్ఆర్ డిబేట్‌లో మహిళను అవమానించేలా కృష్ణం రాజు అనే వ్యక్తి మాట్లాడారని ఆదివారం శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకు శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షులు జి.స్వాతి ఫిర్యాదు చేశారు.

ఆమదాలవలస : ఇటీవల సాక్షి టీవీ లైవ్ డిబేట్‌లో అమరావతి వేశ్యల రాజధాని అంటూ కించపరిచే విధంగా విమర్శలు చేయడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ బాలరాజుకు ఫిర్యాదు చేశారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు తమ్మినేని సుజాత, సీనియర్ న్యాయవాది విజయలక్ష్మి బాయ్, టిడిపి మహిళా నాయకులు సునీత, ధనలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : జర్నలిస్టు కృష్ణంరాజు, కె.శ్రీనివాసరావులపై చర్యలు తీసుకోవాలని జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆసి లీలారాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు కాళ్ల ధర్మారావు, సాలీనా ఢిల్లీ, పత్రి తవితియ్య, కాళ్ల దిలీప్‌కుమార్, కాళ్ల జయదేవ్, రెయ్యి జానకిరావు, సంతోష్‌కుమార్, ఎస్.శేఖర్, రామారావు, ప్రసాద్‌ఆచారి పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : కృష్ణంరాజు, శ్రీనివాసరావులపై చర్యలు కోవాలని మండల తెలుగు మహిళా విభాగ నేతలు నక్క చంద్రకళ, బి.సుజాత ఎస్.నిహార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో హేమ, పి.పద్మావతి, బి.చంపమ్మ, బి.హేమలత, ఆర్.కళావతి పాల్గొన్నారు.

కొత్తూరు : కృష్ణంరాజు, శ్రీనివాసరావులపై చర్యలు తీసుకోవాలని టిడిపి మహిళా కార్యకర్తలు, సర్పంచ్ పడాల కృష్ణవేణి, చోడవరపు శైలజ, సంధ్యారాణి, ముగిటి లక్ష్మి, పాలవలస సుజాతలు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అగతముడిమాధవరావు, మాతల గాంధీ, సర్పంచ్ ప్రతినిధి పడాలి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకు వినతిపత్రం అందజేస్తున్న స్వాతి తదితరులు

10 మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి- రణస్థలం

పేకాట శిబిరంపై దాడి చేసి పది మంది జూదరులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. జె.ఆర్.పురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వరిసాం గ్రామ పరిధిలోని లేఅవుట్‌లో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ ఎస్.చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు పది మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.44, 950 నగదు, 11 సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు.

9న యోగా ర్యాలీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఈనెల 9న నిర్వహించనున్న యోగా ర్యాలీలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని గ్రామాల్లో ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి నిర్వహించాలని సూచించారు. జిల్లాస్థాయిలో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల నుంచి ర్యాలీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో యోగా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 9 నుంచి 14 వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. 10 నుంచి 18 ఏళ్లు, 19 నుంచి 35 ఏళ్లు, 35 ఏళ్లు పైబడ్డవారు ఇలా విభజించి పోటీలు నిర్వహించనున్నట్లు, పోటీల ఫలితాలు యోగాంధ్ర పోర్టల్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు.

40 మంది విద్యార్థుల ధరావతు

లావేరు: వేసవి విజ్ఞాన శిబిరం ముగియడంతో ఆదివారం 40 మంది విద్యార్థులు గ్రంథాలయంలో ధరావతులుగా చేరారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ స్థాయి విద్యార్థులకు బాల సాహిత్యం, జాతీయ నాయకుల పుస్తకాలు అందుబాటులో ఉంచామని ధరావతు చెల్లించిన విద్యార్థులు ఇళ్లకు తీసుకొని వెళ్లి ఆ పుస్తకాలు చదివి మరలా గ్రంథాలయానికి అప్పగించాలని కోరారు.

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

ఆలయ పున:నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని ధర్మపురంలో రామాలయం పున:నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఉన్న ఆలయం చిన్నదిగా ఉండడం, శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన ఆలయం నిర్మాణానికి గ్రామస్తులు నిర్ణయించారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, మాజీ ఎఎంసి చైర్మన్ అన్నెపు రాము ఆధ్వర్యంలో ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రూ.50 లక్షలతో నూతన ఆలయ నిర్మాణానికి గ్రామ యువత సిద్ధమయ్యారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తిచేస్తామని కమిటీ చైర్మన్ రాము తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా భవాని జన్మదిన వేడుకలు

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని వేణు గోపాలస్వామి ఆలయంలో నియోజకవర్గ జనసేన నాయకులు కొరికాన భవాని జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా కేక్‌ని కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దుక్క బాలరాజు, ముకుందపురం సర్పంచ్ సవర భాస్కరరావు, సోలాపురం చంటి, పిట్ట హరికృష్ణ, లక్ష్మీపురం కిరణ్, జనార్థనరావు, మధుసూదనరావు, బాబూరావు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

తాగునీరు తప్పనిసరి

ప్రజాశక్తి- కవిటి

తాగునీటి కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని, ప్రతిఒక్కరికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో మండలంలోని కపాసుకుద్ది పంచాయతీ కొరికానపుట్టుగ గ్రామంలో రెండు తాగునీటి బోర్లు ఏర్పాటుకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దమయంతి, వైస్ సర్పంచ్ పి.చంద్రశేఖర్, ఎంపిటిసి టి.పార్వతి, నాయకులు పులకల శ్రీరాములు, కాయ భీమసేన్, తోట ధర్మరాజు, పాతిన వెంకటరావు, కె.దనం, ఎం.లక్ష్మణ్, కె.శేఖర్ పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం

ప్రజాశక్తి- కవిటి

ఏ రంగంలోనైనా ప్రతిభ కనబరిచిన వ్యక్తులను ప్రోత్సహించాల్సిన అవసరం నేటి సమాజం, నాయకులు, వ్యక్తులు, సంస్థలపై ఉందని చింతామణి సొండి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాండవ రామారావు అన్నారు. చింతామణి సొండి సంక్షేమ సంఘం సమావేశం స్థానిక చింతామణి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన మొగలిపురి భరద్వాజ్(860)ను ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన సొండి విద్యార్థులను ప్రోత్సహించడమే సంఘం లక్ష్యమని అన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సొండి కుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

(Recognised by Govt. of A.P).
NextGen Discoverers School
Learning Beyond Boundaries
LKG TO 7th CLASS - ENGLISH MEDIUM
What we Offer !
- Best Educational Plan
- Interactive environment
- Free Mathmatics coaching for JNV and Sainik School Entrance tests-by our Corrspondent Nasu Raj Kumar (A Gold Medalist in International Mathematics competition)
ADMISSION OPEN
Near: SBI, NANDIGAM, Srikakulam (Dist), 95154 68617, 90006 51123, 99663 64085

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఎడ్యుకేషన్ స్పెషల్

Advt. Feature
8 పేజీలు శ్రీకాకుళం జిల్లా సోమవారం 9-6-2025

అన్ని వర్గాలకు అందుబాటులో ఫీజులతో ఉత్తమ విద్యనందిస్తూ.. గత 31 సంవత్సరాలుగా ఉన్నత ఫలితాలు సాధిస్తూ... విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం... ఉత్తమ విలువలతో కూడిన విద్యాభివృద్ధికై పాటు పడుతున్న విద్యా సంస్థ
NEW CENTRAL SCHOOL
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందినది
పి.యన్. కాలనీ, 1వ లైన్, శ్రీకాకుళం, ఫోన్: 08942 - 220060
బాలురకు హాస్టల్ సదుపాయం కలదు
విద్యార్థి స్థాయి ఏదైనా.... విశిష్ట ఫలితం మా లక్ష్యం
మా ప్రత్యేకతలు :
- చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ
- అన్ని రకముల పోటీ పరీక్షలలో విద్యార్థులు పాల్గొనేటట్లుగా ప్రత్యేక శిక్షణ
- పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సేవ కార్యక్రమములలో పాల్గొనేటట్లు చేయుట
- నైతిక విద్యకు ప్రాధాన్యత, క్రీడలలో ఆసక్తిని కలిగించి తగిన తర్ఫీదునిచ్చుట
- వ్యక్తి వికాస శిక్షణ, సంగీతం, నృత్యం వంటి రంగాలలో ప్రత్యేక శిక్షణ
- స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లలో ప్రత్యేక శిక్షణ
- డ్రోన్ AI, రోబోటిక్స్, కంప్యూటర్‌లలో ప్రాథమిక శిక్షణ
అడ్మిషన్లు జరుగుచున్నవి
నర్సరీ నుండి 10వ తరగతి
బస్సు సౌకర్యం కలదు
అడ్మిషన్లుకై సంప్రదించండి:
83 4084 4084, 83 4094 4094

నాడు 6... నేడు 9

- గత వైసిపి ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలతో ఉత్తర్వులు
- నేడు తెరపైకి తొమ్మిది రకాల పాఠశాలలు
- ప్రభుత్వ విద్యను పేదలకు దూరం చేసేలా కూటమి సర్కారు నిర్ణయాలు
- డ్రాపౌట్స్, పాఠశాలల మూతకు అవకాశం

వార్త 2లో..

INSPIRES A LOVE FOR LEARNING
SMART SCHOOL
Green & A/c Campus
Admissions OPEN
BEST SCHOOL IN PALASA
School Highlights
- CBSE & NCERT Blended Curriculum
- IIT Foundation & Olympiods
- Digtal Class Rooms
- Smart & Soft Skills
- Moral Education Through Films
- IQ Development and Emotional Balance
- Educational Feild Trips
- Weekly Module Exams
- Mobile Application
- Sports & Games
- Yoga & Dance
PARENTS RIGHT CHOICE
CONTACT
SMART SCHOOL
Old NH5 Road, Kasibugga
www.smartschoolpalasa.com
LIMITED SEATS
96660 82424 , 85208 16866 , 85208 16867

అడ్మిషన్లు జరుగుచున్నవి
SRI SAI VIDYA MANDIR SMART SCHOOL
Recogd. by the Govt. of A.P
NURSERY to 10th Class
P.N.Colony, Srikakulam
Ph: 9441267359, Principal: 9491106439
LEAD Curriculum
IIT/NEET / OLYMPIAD FOUNDATION
2024 594/600
2025 589/600
2025-26 ADMISSIONS OPEN
- Strong Academic Foundation by Experienced & Highly Qualified Faculty
- Complete Digital Smart Teaching
- Activity Based CCE Pattern Learning Levels
- SSVM is the Iconic Symbol of Discipline
- Transport and Lunch Facility to those who needed
- NCC, Scouts & Guides
- Classical Dance & Karate
Wanted School Assistant English:
Qualified & Intrested can Directly Approach in the office with all your Originals in a week.
ఉపాధ్యాయులే యజమాన్యం - యజమాన్యమే ఉపాధ్యాయులుగా గత 25 సంవత్సరములు దిగ్విజయంగా అత్యద్భుత ఫలితాలతో ముందుకు సాగుతున్న ఏకైక విద్యాసంస్థ
HOSTEL FACILITY
SCHOOL BUS FACILITY
ఆలోచించండి... త్వరపడండి... మీ చిన్నారులను చేర్పించండి...
ఇట్లు -మేనేజిమెంట్

నాడు 6... నేడు 9

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

పాలకులు మారినా వారి విధానాలు మారడం లేదనటానికి విద్యారంగానికి సంబంధించి కూటమి సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు ఉదాహరణ. గత వైసిపి ప్రభుత్వం ఆరు రకాల పాఠశాల విధానంతో 117 జిఒను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అదే ప్రభుత్వ విద్యా రంగానికి చేటు తీసుకొస్తుందని అంతా అనుకంటే అంతకుమించి కీడు తెచ్చేలా కూటమి సర్కారు 19,20,21 పేర్లతో జిఒలను తీసుకొచ్చింది. దీనిపై ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 'పొయ్యి మీద నుంచి పెనం'లోకి పడిన చందంగా ఉందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నూతన విద్యావిధానంతో పిల్లల్లో డ్రాపౌట్స్ పెరగడంతో పాటు పాఠశాలల మూతకు దారి తీస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

ప్రభుత్వ, మండల, జెడ్పి, మున్సిపల్, గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యాన నడుస్తున్న పాఠశాలల పునర్నిర్మాణం పేరుతో ప్రభుత్వం గత నెలలో 19, 20, 21 జిఒలను వెలువరించింది. పాఠశాలలను తొమ్మిది కేటగిరీలుగా విభజిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. మొదటి కేటగిరిలో ప్రీ ప్రైమరీ-1 (పిపి-1), ప్రీ ప్రైమరీ(పిపి-2)లకు శాటిలైటే ఫౌండేషన్ స్కూల్స్‌గా, రెండో కేటగిరీలో పిపి-1, పిపి-2 ఒకటి, రెండో తరగతులను ఫౌండేషన్ స్కూల్‌గా పేర్కొంది. పిపి-1, పిపి-2, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌గా నిర్ణయించింది. పిపి-1, పిపి-2, ఒకటి నుంచి ఎనిమిది వరకు ఉన్న తరగతులను ప్రాథమికోన్నత పాఠశాలలుగా విభజించింది. ఆరు నుంచి పదో తరగతి వరకు, ఒకటి నుంచి పదో తరగతి వరకు ఉన్న తరగతులను ఉన్నత పాఠశాలలు వర్గీకరించింది. ఆరు నుంచి 12 తరగతి వరకు, ఒకటి నుంచి 12 వరకు ఉన్న తరగతులను హైస్కూల్ ప్లస్‌గా విభజించింది.

జిల్లాలో పరిస్థితి ఇలా...

ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులు మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు చేశారు. జిల్లాలో కొత్తగా 248 ఫౌండేషన్ స్కూళ్లు రానున్నాయి. అదేవిధంగా 1620 పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా రూపాంతరం చెందనున్నాయి. 391 స్కూళ్లు మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మారనున్నాయి. 420 ఉన్నత పాఠశాలలు, 198 ప్రాథమికోన్నత పాఠశాలలు ఏర్పడనున్నాయి. పాఠశాల పునర్నిర్మాణం ఫలితంగా 420 మంది స్కూల్ అసిసెంట్ల పోస్టులు మిగలనున్నాయి. వీరిలో 227 మందిని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా, 193 మందిని స్కూల్ కాంప్లెక్స్‌లకు నియమించనున్నారు. దీంతో పాటు 324 సెకండరీ గ్రేడ్ పోస్టులు మిగలనున్నాయి.

కొత్త జిఒల పర్యవసనాలు ఇవే

పాఠశాల పునర్నిర్మాణం పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో విద్యా రంగం అస్తవ్యస్తంగా మారే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అటు ఉపాధ్యాయులకూ తీవ్ర నష్టం చేయనుందనే చర్చ నడుస్తోంది.

ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఒకటి నుంచి పది, ఒకటి నుంచి 12 తరగతుల నిర్వహణకు మౌలిక వసతుల సమస్య తలెత్తనుంది. గదులు చాలకపోవడం తో రెండు చోట్లా ఒకే హెచ్ఎం పర్యవేక్షణ చేయాల్సిన పరిస్థితులు తలెత్తనున్నాయి. ఒకటి, రెండు తరగతులు ఫౌండేషన్ తరగతులుగా మార్చడం వల్ల 3,4,5 తరగతులు బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని, దీంతో డ్రాపౌట్స్ పెరగనున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రాథమిక పాఠశాలల్లో డిఇడి చేసిన వారినే ఇప్పటివరకు ప్రభుత్వం ఉపాధ్యాయులుగా నియమిస్తోంది. పాఠశాల పునర్నిర్మాణం పేరుతో ప్రస్తుతం చేపడుతున్న ప్రక్రియలో భాగంగా వారిని ప్రైమరీ స్కూల్స్‌కు హెచ్ఎంలుగా నియమించడంపై ఉపాధ్యాయుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఉపాధ్యాయులకు పనిభారం తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఒక్కొక్క ఉపాధ్యాయుడికీ 36 నుంచి 40 పీరియడ్‌లు పాఠాలు బోధించాలని చెప్తోంది. తరగతికి 60 మంది విద్యార్థులు దాటితేనే రెండో సెక్షన్ ఇస్తున్నారు. ఇది బోధనపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

పాఠశాలలు మూతపడే ప్రమాదం

ఫౌండేషన్ స్కూల్స్ పేరుతో 1,2 తరగతులకు మాత్రమే పాఠశాలలను పరిమితం చేసి రాబోవు అనేక పాఠశాలలు మూతపడే ప్రమాదముందని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నూతన విద్యా విధానంతో సింగిల్ డిజిట్స్ స్కూల్స్ పెరగున్నాయనే ఉపాధ్యాయుల్లో చర్చ నడుస్తోంది. భవిష్యత్‌లో అవి మూతపడే అవకాశం ఉంది. ఈ విధానం పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువులకు దూరమవుతారనే ఆందోళనా లేకపోలేదు. ఈ విధానంలో తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం చదివే అవకాశం లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది.

'పది'లో 'స్మార్ట్'గా శతశాతం

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఎసి పాఠశాల అనగానే ముందుగా గుర్తొచ్చేది స్మార్ట్ పాఠశాల. పాఠశాలే కాదు విద్య బోధించడంలో స్మార్ట్‌గా నిలిచింది. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులతో పాటు అన్ని తరగతి గదుల్లోనూ ఎసి, అధునాతనమైన భవనాలు నడుమ విద్యార్థులకు సిబిఎస్, ఎన్‌సిఇఆర్‌టి సిలబస్, ఐఐటి ఫౌండేషన్, వలంపీయాడ్, నాణ్యమైన విద్య అందిస్తున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించి జంట పట్టణాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 12 మంది 550 మార్కులు పైబడి మార్కులు సాధించారు. శత శాతం ఉత్తీర్ణత సాధించి విజయ ఢంకా మోగించారు. పాఠశాలకు చెందిన టి.రోహిత్ 590 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో మూడో స్థానంలో నిలిచారు. అలాగే సాయి సరోష్ 588, శ్రీచాణక్య 586, జె.ద్రాక్షాయని 585, రోహిత 573, సాత్విక్ 573, మహి 571, ఆయుషకా 561, కార్తిక్ 561, చరిష్మా 560, రాహుల్ 554, అనీష్ 552 మార్కులు సాధించారు. పలువురు విద్యార్థులు తెలుగులో వంద, హిందీలో 98, ఇంగ్లీష్‌లో 97, లెక్కలు వంద, సైన్స్‌లో 99, సోషల్‌లో వంద మార్కులు సాధించి పాఠశాల సత్తా చాటారు.

విద్యార్థులకు రాష్ట్ర, సిబిఎస్ఇ బోధిస్తూ ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ ఛాలెంజ్‌గా నిలిచారు. పాఠశాలకు అడ్మిషన్ ప్రారంభమయ్యాయని పాఠశాల చైర్మన్ ఎ.వి.కె.శాస్త్రి, పాఠశాల కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్ లాభాల రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.వి.శేషుకుమార్ తెలిపారు.

ఆల్ ఇండియా టాపర్స్

కాశీబుగ్గ స్మార్ట్ పాఠశాలలో చదువుతున్న ప్రప్రథమంగా నేషనల్ లెవెల్ మాథెమాటిక్స్ కాంపిటేషన్ (యుఐఎం) యూనిఫైడ్ ఇంటర్నేషనల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్ పరీక్షలో 2024-25 సంవత్సరంలో ర్యాంకులు సాధించారు. ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు ఐదో తరగతి విద్యార్థి అభినవ్ ప్రజ్వల్ సాధించగా, 3వ తరగతి విద్యార్థి లక్షిత ఆల్ ఇండియా 16వ ర్యాంకు, ఒకటో తరగతి విద్యార్థి కార్తికేయ ఆల్ ఇండియా 4వ ర్యాంకు, రెండో తరగతి విద్యార్థి చతుర ఆల్ ఇండియా 5వ ర్యాంకు, ఒకటో తరగతి విద్యార్థి మోక్షిత్ ఆల్ ఇండియా ఏడో ర్యాంకు, రెండో తరగతి విద్యార్థి ప్రణవి ఆల్ ఇండియా 60వ ర్యాంకు, ఐదో తరగతి విద్యార్థి లాస్య ఆల్ ఇండియా 67వ ర్యాంకు, ఐదో తరగతి విద్యార్థి యోజిత్ సాయి ఆల్ ఇండియా 81వ ర్యాంకు, మూడో తరగతి విద్యార్థి ప్రజ్ఞయా ఆల్ ఇండియా 92వ ర్యాంకు సాధించి సత్తా చూపారు.

నేషనల్ లెవెల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో ఒకటో తరగతి విద్యార్థి కార్తికేయ 5వ ర్యాంకు, రెండో తరగతి విద్యార్థి కనిష్క 56వ ర్యాంకు సాధించారు.

స్కూల్ ప్రత్యేకతలు

ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు జాతీయ కాంపిటీటివ్ పరిక్షలైన ఐఐటి, నీట్, నేషనల్ ఒలింపియాడ్‌పై ప్రత్యేక శిక్షణ, అవగాహన కలిగి ఉండేలా తర్ఫీదు, ఎడ్యుకేషన్ టూర్స్. యోగా, డాన్స్, టీం డేస్, ఫీల్డ్ ట్రిప్స్, రిలయన్స్ జియో వారి ఎంబైబ్ డిజిటల్ ప్రోగ్రాం మరియు వర్చ్యువల్ లాబ్, విద్యార్థులస్మార్ట్ హ్యాండ్ రైటింగ్ మరియు లైఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ కొరకు టీచర్లకు ఓరియెంటేషన్, మానవతా విలువలు పెంపొందించుటకు స్కూల్ సినిమా బెంగుళూరు వారితో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, వారాంతపు పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులకు నివేదిక పంపే ఏర్పాటు, విద్యార్థుల సందేహాల నివృత్తికి అదనపు సమయం కేటాయించడం, గేమ్స్, క్విజ్, యోగా, డాన్స్ క్లాస్‌లు నిర్వహణ, ఐక్యూ డెవలప్మెంట్‌కు ప్రత్యేక శిక్షణ.

సిబిఎస్ఇ బోధన అందిస్తున్నాం

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి వంటి పట్టణంలో విద్యాబోధనలో సిబిఎస్ఇలో బోధన అందివ్వాలనే తపనతో బిఎస్‌జెఆర్ విద్యాసంస్థల్లో ఒక భాగంగా హుందా స్కూల్ నిర్వహణ ఉందని కరస్పాడెంట్ కోత మురళీధర్ అన్నారు. 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ టెక్కలిలో ప్రయివేట్ విద్యాసంస్థలు ఏర్పాటులో తామే ముందజలో ఉన్నామన్నారు. తమ సంస్థలో చదువుకోసం ప్రవేశించే విద్యార్థి కెజి నుంచి పిజి వరకు చదువుకునే విధంగా తమ విద్యాసంస్థలో తరగతులు ఉంటాయని అన్నారు. ఒక లక్ష్యం, ఆశయంతో తమ విద్యసంస్థలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిఒక్క పౌరునికీ నాణ్యమైన కార్పొరేట్ విద్యను అందివ్వాలనే ఉద్దేశంతో బిఎస్‌జెఆర్ విద్యా సంస్థలు ఏర్పాటు చేశామన్నారు. టెక్కలిలో బిఎస్‌జెఆర్ కళాశాల ఒక బ్రాండ్ అంబాసిడర్ వంటి దన్నారు. దశాబ్దాల కాలం నుంచి బోధనలో అనేక మార్పులు తీసుకొస్తూ... ఈ ప్రాంత విద్యార్థులకు చదువులు అందుబాటులో ఉంచా మన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల మోసాల బారిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు, వారి తల్లిదండ్రు లు ఉన్నారని అన్నారు. స్థానిక పరిస్థితులను అవగాహన చేసుకుని పిల్లలకు చదువులు అందివ్వాలనే తప్ప వ్యాపార దృక్పథంతో కాదని అన్నారు. బిఎస్‌జెఆర్ విద్యాసంస్థల ద్వారా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా దూర విద్యా కేంద్రం ఉందన్నారు. ప్రమోషన్‌లు, డిగ్రీ వంటి కోర్సులు పూర్తి చేస్తే ఇతర సంస్థల్లో ఉద్యోగాల కోసం దరకాస్తులు చేసుకునే వారికి దూర విద్యా కేంద్రం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

విజయపరంపరలో 'వివేకానంద భారతి'

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గత 37 ఏళ్లగా నిర్విరామంగా వివేకానంద భారతి విద్యా సంస్థలు పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో విజయపరంపర కొనసాగుతోంది. పూండి గోవిందపురంలో 1989లో వివేకానంద ట్యుటోరియల్‌గా ప్రారంభమైంది. 1992 నుంచి పూర్తిస్థాయి విద్యా సంస్థగా ప్రస్తుతం వివేకానంద భారతి స్కూల్ పేరుతో నాడు, నేడు ఎన్నడూ విజయదుందిభి మోగిస్తూ ముందుకు సాగుతుంది. నిబద్ధత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం, ఉన్నతస్థాయి బోధన విధానాలు విద్యార్థుల తల్లితండ్రుల ఆదరణను చూడగలుగుతున్నారు. సమర్థత కలిగిన బాధ్యతాయుతమైన మేనేజ్‌మెంట్ మార్గదర్శనంలో సంస్థ ఎప్పటికప్పుడు సరైన లక్ష్యాలు నిర్ధేశించుకుని ముందుకు సాగడం ప్రగెకమైన విషయం. గుణాత్మక విద్యా బోధనతో పదో తరగతిలో ఏటా నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన ఘనత ఈ విద్య సంస్థకే చెందుతుంది. వజ్రపుకొత్తూరు, నందిగాం, సంతబొమ్మాళి మండలాల పరిధిలోని విద్యార్థులు ఇక్కడ పెద్ద సంఖ్యలో విద్యను అభ్యసిస్తున్నారు. 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధిస్తూ 592 అత్యధిక మార్కులతో విజయదుందిభి మోగించింది. పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, రైల్వే, భారత రక్షణ దళాలు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ అనేక ప్రభుత్వ సంస్థల్లో స్థిరపడిన ఎంతో మంది విద్యార్థులు ఎక్కడి నుంచి వెళ్లిన వారే. పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట వేస్తూ చిన్నతనం నుంచీ క్రమశిక్షణ క్విజ్, టాలెంట్ టెస్టుల్లో పాల్గొనేలా ప్రోత్సహించి ప్రతేక శిక్షణ ఇస్తున్న ఏకైక విద్యా సంస్థ.

సంస్థ ప్రత్యేకతలు

- క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన విద్య
- ఈ విద్యా సంవత్సరం నుంచి ఐఐటి కోర్సులు ప్రారంభం
- పోటీ పరీక్షలకు అనుగుణంగా ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన
- స్పోకెన్ ఇంగ్లిష్‌కు ప్రత్యేక తరగతులు నిర్వహణ
- క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు పాల్గొనడానికి అవసరమైన తర్ఫీదు సమాచారం అందించడం
- అంకితభావం కలిగి నిబద్ధతతో పనిచేసే నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం అత్యుత్తమమైన బోధనా పద్ధతులు, బోధనోపకర్ణాలు ఉపయోగించి సమగ్రమైన బోధన విధానం అమలు చేస్తున్నారు.
- ఆహ్లాద కరమైన తరగతి గది వాతావరణం, సువిశాల భవనాలు ఉన్నాయి.

- పేరాడ సోమేశ్వరరావు,
ఎంఎ, బిఇడి, కరస్పాండెంట్

- డి.వనజనాభం,
ప్రధానోపాధ్యాయులు,
బిఎస్‌సి, బిఇడి

పాఠశాలలు పున:ప్రారంభం నాటికి

సర్వం సిద్ధం

- బడి తెరిచిన రోజునే పుస్తకాలు అందజేతకు చర్యలు
- ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ
- ప్రశాంతంగా డిఎస్‌సి పరీక్షలు
- డిఇఒ డా.ఎస్.తిరుమల చైతన్య

ప్రజాశక్తి -శ్రీకాకుళం ప్రతినిధి

పాఠశాలలు ఈ నెల 12న పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్నీ సిద్ధం చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య చెప్పారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం రోజునే టెక్ట్స్ బుక్స్, బ్యాగులు, యూనిఫాం అందజేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాల పరిస్థితి, నూతన విద్యావిధానంలో భాగంగా తొమ్మిది రకాల పాఠశాలల నిర్వహణ, జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలు, డిఎస్‌సి పరీక్షలు తదితర అంశాలపై 'ప్రజాశక్తి' ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలు ఆయన మాటల్లోనే...

? ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాలు ఎలా ఉండబోతున్నాయి? ప్రవేశాల పెంపునకు మీరు తీసుకున్న చర్యలేమిటి?

ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం ప్రవేశాలు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, ఇతర కిట్లను అందిస్తోంది. పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు చూసే అవకాశం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత మంది చేరతారనేది ఈ నెలాఖరులో తెలుస్తోంది.

? ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన తొమ్మిది రకాల పాఠశాలల విధానం అమల్లో భాగంగా జిల్లాలో ఎటువంటి కసరత్తు ప్రారంభించారు?

ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులు మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు చేశారు. జిల్లాలో కొత్తగా 248 ఫౌండేషన్ స్కూళ్లు రానున్నాయి. అదేవిధంగా 1620 పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా రూపాంతరం చెందనున్నాయి. 391 స్కూల్స్ మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మారనున్నాయి. 420 ఉన్నత పాఠశాలలు, 198 ప్రాథమికోన్నత పాఠశాలలు ఏర్పడనున్నాయి. పాఠశాల పునర్నిర్మాణం ఫలితంగా 420 మంది స్కూల్ అసిసెంట్ల పోస్టులు మిగలనున్నాయి. వీరిలో 227 మందిని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా, 193 మందిని స్కూల్ కాంప్లెక్స్‌లకు నియమించనున్నారు. దీంతో పాటు 324 సెకండరీ గ్రేడ్ పోస్టులు మిగలనున్నాయి.

? ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా భావిస్తున్న మెగా డిఎస్‌సి నిర్వహణ ప్రశాంతంగా సాగేందుకు ఎటువంటి చర్యలు చేపట్టారు?

జిల్లాలో డిఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా సాగేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాం. జిల్లా వ్యాప్తంగా 37,982 మంది పరీక్షలు రాస్తున్నారు. ఆన్‌లైన్‌లో పరీక్షల నిర్వహణకు ఆరు కేంద్రాలు కేటాయించాం. ఉదయం, మధ్యాహ్నం వేళ్ల నిర్ధేశించిన సమయాల్లో రెండు స్విఫ్ట్‌ల్లో పరీక్షలు జరుగున్నాయి. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగుతాయి.

? విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ పాఠశాల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయించాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఎంత వరకు జిల్లాలో అమలయ్యాయి?

విద్యా హక్కు చట్టం ప్రకారం పేద పిల్లలకు కేటాయించాల్సిన 25 శాతం కోటా అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు కోరుకున్న జిల్లాలో విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నాం.

? బడిబయట పిల్లలను బడిలో చేర్పించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జిల్లాలో పిల్లల ఎడ్యుకేషన్ సమాచార నివేదిక ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి వెళ్లిపోయిన విద్యార్థులను గుర్తిస్తున్నాం. వారు వేరే ప్రాంతాలకు వెళ్లారా? లేక ఏకంగా బడి మానేశారా? వంటి అంశాలను పరిశీలిస్తున్నాం. బడి మానేసేవారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలకు తెప్పించేలా చర్యలు తీసుకుంటాం.

? జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎలా సాగుతోంది?

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా బదిలీలు చేపడుతున్నాం. బదిలీలకు సంబంధించి ఏమైనా సమస్యలు తలెత్తితే కమిషనరేట్‌ను ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నాం. ఉపాధ్యాయులు కోరుకున్న చోటుకు బదిలీ చేస్తున్నాం.

? జిల్లాలో నాణ్యమైన విద్య అందించడానికి, ఉత్తమ ఫలితాల సాధనకు ఎటువంటి ప్రణాళికలు అమలు చేయనున్నారు?

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకనుగుణంగా ఉపాధ్యాయులను సిద్ధం చేస్తాం. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఆ దిశగా కృషి చేస్తాం. పదో తరగతి ఫలితాల్లో ఈ సంవత్సరం కొంత మేర ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఫలితాలను సమీక్షించుకుని రాబోవు విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తాం.

'లిటిల్ ఏంజల్స్'కు 40 ఏళ్లు

అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఆ పాఠశాలకు ఒక చరిత్ర ఉంది. నాలుగు దశాబ్ధాలుగా పట్టణంలో ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి తీర్చిదిద్దిన ఘనత ఉంది. ఇక్కడ చదివి అనేక మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, డాక్టర్లు నావికాదళం, ఎయిర్‌పోర్టు, ఉపాధ్యాయ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన చరిత్ర ఉంది. ఏటా పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఇక్కడ ప్రత్యేకత.

లిటిల్ ఏంజల్స్ స్కూల్

కాశీబుగ్గ లిటిల్ ఏంజల్స్ స్కూల్ ఏర్పాటు చేసి నలభై ఏళ్లు కావస్తోంది. నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు విద్యను బోధిస్తారు. ఏటా పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తుంటారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలను నేర్పిస్తారు. అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది, సొంత భవనంలో ఆధునాతన పరికరాల నడుమ విద్యను అందిస్తున్నారు. విద్యార్థినులకు ప్రత్యేకంగా భద్రత ఉంటుంది. ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తుంటారు.

ప్రత్యేకతలు

శాస్వత మైన సొంత భవనం
అన్ని సబ్జెక్టులకు అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది
తరగతిలకు రెగ్యులర్ అకడమిక్, ఐఐటి, అబాకస్, వేదిక లెక్కలు వంటి కోర్సులపై ప్రత్యేక శిక్షణ
సమీపంలో ఉన్న గ్రామాలకు వాహన సదుపాయం

నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

పాఠశాల ఏర్పాటు చేసి నలభై ఏళ్ల చరిత్ర ఉంది. ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దాం. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న వారిని చూస్తూ ఆనందిస్తున్నాం. ఏటా పదో తరగతిలో అద్భుతమైన ఫలితాలతో విద్యార్థులు రాణిస్తున్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.

- జి.రాజశేఖర్, కరస్పాండెంట్
లిటిల్ ఏంజల్స్ స్కూల్, కాశీబుగ్గ

శాస్త్రీయ దృక్పథం అవసరం

ప్రజాశక్తి- టెక్కలి

భవిష్యత్ తరం అంతా సైన్స్‌యుగంగా మారుతుందని, ఇటువంటి తరుణంలో చదువుకునే విద్యార్థులకు సాంకేతికత విజ్ఞానం అవసరమని స్థానిక రవీంధ్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ కె.పద్మజ అన్నారు. 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రవీంధ్రభారతి విద్యాసంస్థల ఆలోచనా విధానం మేరకు బోధన ఉంటుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ సంస్థలు విద్యపరంగా చేసిన ఆలోచన భవిష్యత్ తరాలకు వినియోగంగా ఉంటుందని అన్నారు. సైన్స్‌పై ఆసక్తి పెంచేవిధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అవసరమన్నారు. కాలానికి అనుగుణంగా బోధనలో మార్పులు చేస్తూ... పాఠశాల స్థాయిని పెంచుతున్నామని అన్నారు. జిల్లాలోని అనేక సంస్థల్లో టెక్కలి రవీంధ్రబారతికి ఒక గుర్తింపు తీసుకువచ్చామన్నారు. తమ విద్యాసంస్థల జోనల్ ఇన్‌ఛార్జీ వెంకటేష్, జిఎం వసంతల సహకారంతో వారి సూచనల మేరకు టెక్కలి సంస్థని పట్టణంలోని అన్ని విద్యాసంస్థల కన్నా ముందంజలో ఉంచామన్నారు. ఏటా పదో తరగతి ఫలితాల్లో తమ సంస్థకు చెందిన విద్యార్థులు సాధించిన ప్రతిభ మరువలేనిదని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచన మేరకు వారి పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామన్నారు. సామాన్య, మధ్య తరగతులకు చెందిన విద్యార్థులూ తమ సంస్థల్లో చదువుకునేందుకు అనుగుణంగానే ఫీజులు ఉంటాయన్నారు. తమ సంస్థ విద్యాబోధనలో ముందంజలో ఉందని తెలిపారు. ప్రభుత్వపరంగా అన్ని ఆనుమతులూ ఉన్నాయని చెప్పారు. రవీంధ్రభారతి విద్యాసంస్థల్లో బోధనకు చెందిన ఉపాధ్యాయులు నిష్ణాతులని, ఏటా వారికి శిక్షణ ఇస్తూ... విద్యార్థుల ఆలోచనా విధానాల మేరకు బోధన కొనసాగేలా చేస్తున్నామని తెలిపారు.

పరిపూర్ణతే లక్ష్యం

ప్రజాశక్తి- టెక్కలి

విద్య అందివ్వడం అంటే ఒక్క చదువు చెప్పడమే కాదని, విద్యాసంస్థకు వచ్చే విద్యార్థి అన్నిరంగాల్లో అరితేరే విధంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేడాడ భీమారావు స్మారక విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. 'ప్రజాశక్తి' మాట్లాడుతూ తరగతి గదిలో చదువుతో పాటు విద్యార్థి పరిపూర్ణత సాధించే విధంగా తయారు చేయడమే తమ ఉద్దేశమని అన్నారు. చదువుతో పాటు కళలపైనా ప్రావీణ్యత సాధించే విధంగా విద్య ఉండాలన్నారు. సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయునిగా తాను విధులు నిర్వర్తన సమయంలో విద్యార్థుల్లో స్ఫూర్తినింపే విధంగా బోధన సాగించే వాడినని అనర్నారు. ఎప్పటికైనా విద్యార్థులకు బతుకు నింపే విధంగా మనం చెప్పే చదువు ఉండాలన్నారు. ఒక సామాజిక దృక్పథంతో తమ విద్యాసంస్థలు ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్, బడా పారిశ్రామిక వేత్తలు విద్యను ఏనాడో వ్యాపారం చేశారని అభిప్రాయపడ్డారు. దీనివల్ల తరం మారిపోయిందని అన్నారు. గురువుకు, శిష్యులకు మధ్య ఉన్న అనుబంధం కూడా వ్యాపారంగా మార్చివేశారన్నారు. దీనివల్ల నైతిక విలువలు పూర్తిగా దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుని చేతిలో బెత్తం, పోలీస్‌ల చేతిలో లాఠీ ఉండే విధంగా సమాజం ఉంటే చట్టాలకు, న్యాయానికి విలువలుంటాయన్నారు. అవి కనుమరుగు కావడం వల్ల మంచి సమాజాన్ని తయారు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థికి పరిపూర్ణమైన విజ్ఞానం అందివ్వాలంటే వాడు ఆలోచించే విధంగా వాని జ్ఞానం ఉన్ననాడే వాడికి మన ఆలోచనా దృక్పథం అవగాహన అవుతుందని అన్నారు. అందుకే తమ విద్యాసంస్థలను ఇంటర్మీడియట్ నుంచి ప్రారంభించామన్నారు. ప్రణవి విద్యాసంస్థల ద్వారా ఇంటర్మీడియట్, డిగ్రీ, టెక్నికల్ కోర్సులైన డిఎడ్, బిఇడి వంటివి కూడా రెగ్యులర్‌గా తరగతులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. వయోజనులకు, చిన్నపాటి ఉద్యోగాలు చేసే వారికీ విద్యకు సంబంధించిన క్వాలిఫికేషన్ అందించేందుకు ఎస్‌వియు, ఎఎన్‌యు యూనివర్సిటీల ద్వారా దూర విద్యనూ అందిస్తున్నామని తెలిపారు.

(Recognised by Govt. of A.P.)
వివేకానంద విద్యానిలయం
కలెక్టర్ ఆఫీస్, సంతోషిమాత గుడి దారి శ్రీకాకుళం
LKG TO 10TH (ENGLISH MEDIUM)
మా ప్రత్యేకతలు : 2024-25 విద్యా సంవత్సరం SSC పరీక్షలలో 100 % శాతం ఉత్తీర్ణత
● విశాలమైన తరగతి గదులు, ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణం, ఆకర్షణీయమైన ప్రాంగణంలో నడపబడుతున్న విద్యా సంస్థ.
● అపార అనుభవంగల డైరక్టర్ల నిరంతర పర్యవేక్షణలో గత 27 సం॥ల నుండి నడుపబడుతున్న విద్యాసంస్థ
● అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యనందించి, సురక్షితంగా క్రమశిక్షణతో మీ పిల్లలకు శిక్షణ ఇవ్వడం మా ప్రత్యేకత
అడ్మిషన్లు జరుగుచున్నవి
ఫోన్: 99890 73687
- ప్రిన్సిపాల్

స్థాయిని బట్టే బోధన

టెక్కలి: కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్యను అందిస్తూ.. విద్యార్థిస్థాయిన బట్టి చదువుని బోధించడమే తమ ఉద్దేశమని ఓక్లాండ్ అంతర్జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్ మళ్లా మధులత స్పష్టం చేశారు. 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ టెక్కలి వంటి పట్టణంలో ప్రయివేట్ విద్యాసంస్థలు అధికంగా ఉన్నా.. తమ సంస్థకు ఒక గుర్తింపుని విద్యార్థుల తల్లిదండ్రుల్లో నిక్షిప్తమై ఉందన్నారు. ప్రాథమికోన్నత స్థాయిలో బోధనకు సిద్ధమైనా తరగతులను ఒక్కొక్కసారిగా పెంచుతూ ఉన్నత పాఠశాల స్థాయికి తీసుకెళ్తున్నామన్నా రు. ఈ ఏడాది విద్యా సంసవత్సరం నుంచి పదో తరగతి వరకు స్థాయిని పెమచుతున్నా మన్నారు. తమ పాఠశాలలో చదువు కోసం చేరే విద్యార్థిని అంచలంచెలుగా తీర్చిదిద్ది వారిలో నిబిడీకృతమైన విజ్ఞానాన్ని వెలికితీసి వారిని ఉన్నతంగా తయారు చేస్తున్నామన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే, ఐఐటి, నీట్ వంటి విద్యాసంస్థల్లో ప్రవేశానికి కంప్యూటర్‌పై అవగాహన కల్పిస్తున్నాం. చిన్నతనం నుంచే పౌండేషన్ వేస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులను తయారు చేస్తున్నామని అన్నారు. తమ విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా ఉంటాయన్నది ఒక దుష్ప్రచారం మాత్రమే. తాము అందించే కోర్సులకు, బోధనకు తల్లిదండ్రులు చెల్లించే ఫీజులకు పూర్తి న్యాయం అందిస్తున్నామని అన్నారు. కార్పొరేట్‌కు విద్యా సంస్థల ధీటుగా తమ పాఠశాల ఉందన్నారు. ఇక్కడి సామాజిక పరిస్థితులు ప్రకారం అవగాహన చేసు కుని ఫీజులను రూపొందిం చామే గానీ తమ సొంత ప్రయోజనాల కోసం ఫీజులు పెంచలేదన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక మహిళగా ఈ ప్రాంత విద్యార్థులకు ఎటువంటి విద్యాబోధన ఉండాలి, భవిష్యత్ సమాజంలో వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా బాధ్యతతో కూడిన విద్యని అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క అంశంలోనూ విద్యార్థిని భాగస్వామ్యం చేస్తున్నా మన్నారు. విద్యార్థుల్లో బాధ్యతతో కూడిన చదువుని అందిస్తు న్నామని తెలిపారు.

SRINIVASA VIDYA NILAYAM
(Recognised by Govt. of Andhra Pradesh)
PEDDAJALARI STREET, SOMPETA
(FROM LKG TO 10TH CLASS - ENGLISH MEDIUM)
AC HOSTEL FECILITY AVAILABLE
అడ్మిషన్లు జరుగుచున్నవి
RESULT 100 %
అడ్మిషన్లుకై సంప్రదించండి
9440436479, 9493291565, 6300373139

శ్రీ శారదా విద్యానికేతన్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
సోంపేట, శ్రీకాకుళం జిల్లా-532 284.
రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్ (LKG toX - E.M)
అడ్మిషన్లు జరుగుచున్నవి
సంప్రదించవలసిన నెంబర్లు :
9640023469, 9885360898
8985921215, 08947-233894

శ్రీ షిర్డిసాయి ప్రైవేట్ ఐటిఐ
కేంద్రప్రభుత్వం వారిచే గుర్తింపు పొందిన సంస్థ (NCVT)
గోపినాధపురం, టెక్కలి
కోర్సులు : 1. ఎలక్ట్రీషియన్ 2. ఫిట్టర్
మా ఐటిఐలో అబ్బాయిలతో పాటు అమ్మాయిలకు అడ్మిషన్ ఇవ్వబడుచున్నవి.
అడ్మిషన్లు ప్రారంభమైనవి
గమనిక : ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుకు నడపబడుతున్న సంస్థ
మీ మన్మధ మాష్టారు, సెక్రటరీ/కరస్పాండెంట్
సెల్ : 8186830293, ఫోన్ : 08945-244229

ప్రగతి స్కూల్
Director: I. Ganapathi Rao
9440139062
6304070309
L.K.G to 10th (EM/TM)
ప్రియాగ్రహారం - పోలాకి మండలం
రెసిడెన్షియల్ & నాన్ - రెసిడెన్షియల్
SSC - 2025 ఫలితాలలో ప్రగతి ప్రభంజనం
595/600 S. Satyateja
585/600 E. Indhumathi
585/600 D. Deekshita
585/600 K. Jagan
591/600 P. Manoj Kumar
IIT-NEET FOUNDATION
2025-26 ADMISSIONS OPEN

శారద విద్యానికేతన్
అడ్మిషన్లు జరుగుచున్నవి
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
ప్రశాంత్‌నగర్, సింగుపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 9959435700
583 బి. వినయ్
582 ఎ. భవాని
28 సంవత్సరముల నుండి 10వ తరగతి పరీక్షలలో ప్రతియేటా అదే సంచలనం... అదే ప్రభంజనం...
582 బి. లక్ష్మీకాంత్
580 కె.వి. ఉషారాణి
నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం
కరస్పాండెంట్: ముద్దాడ కృష్ణచైతన్య B.Com., B.Ed., D.E.Ed, MBA
మేనేజింగ్ డైరెక్టర్: యం. రామమోహనరావు MA., B.Ed., M.Phil
బస్సు సౌకర్యం కలదు
వివరములకు : 9959435700, 8106378005

మన శ్రీకాకుళంలో JEE MAINS, JEE ADVANCED & NEET లో ఆల్ ఇండియా లెవల్ టాప్ ర్యాంకులు తెప్పించగల సత్తా కలిగిన ఫ్యాకల్టీ ఉన్న ఏకైక విద్యాసంస్థ
ఆదర్శ్ JUNIOR COLLEGE
IIT - JEE & NEET ACADEMY
DCCB colony, srikakulam, Cell: 73050 16139, 70750 18016
NEET IIT - JEE లో టాప్ ర్యాంక్ సాధించడం మీ కల ఐతే !
LONG TERM COACHING
JEE అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా 42 (తమిళనాడు స్టేట్ ఫస్ట్), 166, 205 మరియు నీట్‌లో 720 మార్కులకు 720, 715, 685 వంటి టాప్ ర్యాంకులు అందించిన అనుభవం కలిగిన చెన్నై ఫ్యాకల్టీ చే బోధన
ప్రత్యేకతలు
☞ ఆహ్లాదకరమైన వాతావరణం
☞ కాంపిటేటివ్ ఫీల్డ్‌లో 10సం॥లకు పైగా అనుభవం
☞ టాప్ ర్యాంక్స్ తెప్పించగల అత్యున్నత మెథడాలజీ
☞ ఒత్తిడి లేని పరీక్షా విధానం
☞ ప్రతిరోజు ఉదయం యోగా మెడిటేషన్
☞ రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనం
☞ AC Hostel & Ac Class Rooms
ఆదర్శ్‌లో జాయిన్ అవ్వండి... ఒత్తిడి లేని ర్యాంకులు సాధించండి.

శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు
మీ.. శ్రేయోభిలాషి
శ్రీకాకుళం

పేడాడ భీమారావు స్మారక విద్యాసంస్థలు
ఛైర్మన్॥ డా. పేడాడ పరమేశ్వరరావు
పేడాడ విద్యాసంస్థలు
ప్రణవి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ (డిగ్రీ)
శ్రీవిద్యా జూనియర్ కాలేజ్
పి.బి.దేవి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బి.ఎడ్)
ఎస్వీయూ & ఏఎన్‌యూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (యూజీ & పీజీ)
డైరెక్టర్॥ శ్రీ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్
ఇజ్జువరం - నౌపడ ఆర్.ఎస్ - టెక్కలి - శ్రీకాకుళం జిల్లా - 532212
ఫోన్ : 6305991794, 8331013880, 9908297992, 9493034488

2024-25 సం॥ SSC ఫలితాలలో విజయదుందుభి మోగించిన మా విద్యార్థులు

మా ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు అభినందనలు. సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాము.

S.KARTHIK 587/600 H.T.No. 2501102542
G.VARSHITHA H.T.No. 2501102176 575/600
P.REVANTH H.T.No. 2501102450 565/600
S.PUJITHA 562/600
D.DEVIPRIYA 553/600
T.RAGHAVA 543/600
E.MAHESH 530/600
K.TANISH KUMAR 527/600
K.NAVADEEP 518/600
KHAN IRFAN 518/600
N.MOHITH KUMAR 510/600
I.ANIL SAI 509/600
I.HASINI 493/600
T.PRANETH 476/600
J.PAVAN SAI 458/600
M.CHARANSAI 447/600
B.CHANDRA SEKHAR 314/600

అడ్మిషన్లు జరుగుచున్నవి
Cell : 99890 73687
నలంద స్కూల్
గూనపాలెం LKG to 10th (EM) శ్రీకాకుళం

నిన్న... నేడు... రేపు... ఏనాడు... నెం:1
26 సం॥లుగా కస్పాండెన్స్ కోర్సులలో దిగ్విజయంగా నడుపుతున్న ఏకైక సంస్థ

రాఘవేంద్ర కాలేజ్

Authorised:
ANDHRA UNIVERSITY
NAGARJUNA UNIVERSITY
డిస్టెన్స్ ఎడ్యుకేషన్
ఇలిసిపురం, శ్రీకాకుళం-532 001.

Direct 10th Inter one Sitting
DEGREE : B.A., B.Com., B.Sc B.B.A., B.Li.Sc
PG : M.A, M.Com, M.Sc MBA, MCA, M.Li.Sc
CONTACT FOR ADMISSIONS: 7386076307,9246666681

THE SANTHINIKETHAN ENGLISH MEDIUM SCHOOL

the SanthiNikethan English Medium School
NURSERY TO 10th CLASS - ENGLISH MEDIUM
ADMISSION OPEN
FOLLOW US
THE SANTHINIKETHAN SCHOOL, RANASTHALAM - SRIKAKULAM.
IIT, APRJC, NEET, POLYCET, NAVODAYA మరియు SAINIC SCHOOL
628 184 7979, 984 807 4732
Near H.P Bunk, RANASTHALAM, Srikakulam Dist - 532407

లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ)
తిలక్ నగర్, కాశీబుగ్గ
LKG to X (EM & TM)
40 Years Teaching Experience
జి. రాజశేఖర్
కరస్పాండెంట్
అడ్మిషన్లుకై సంప్రదించండి : 94410 39310

(Recognised by Govt. of A.P.)

మెహెర్ విద్యా విహార్

MEHER VIDYA VIHAR SRIKAKULAM
పి.యన్ కాలనీ, శ్రీకాకుళం - 532 005.
NURSERT TO 10TH (ENGLISH MEDIUM)
2024-25 విద్యా సంవత్సరం SSC పరీక్షల్లో 100 % శాతం ఉత్తీర్ణత
అతి తక్కువ ఫీజులతో 2005 నుండి ఇప్పటి వరకు నడపబడుతున్న ఏకైక విద్యా సంస్థం

- 11 మంది విద్యార్థులకు 550 పైగా మార్కులు
- 7 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు
- 4 మంది విద్యార్థులకు 450 పైగా మార్కులు
- 1 విద్యార్థికి 350 పైగా మార్కులు

ఈ ఫలితాలు సాధించడంలో ఎంతో కృషి చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు - ప్రిన్సిపాల్

అడ్మిషన్లు జరుగుచున్నవి
ఫోన్: 8143147514

శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు

మీ.. శ్రేయోభిలాషి
శ్రీకాకుళం

ప్రశాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ

Estd : 1999
Cell : 94413 59684, 81063 62976

క్రాంతి విద్యానికేతన్

25 YEARS
Nursery to 10th Class (EM)
RC No. 281123100030/A5
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
పెద్దవీధి - బి. సింగుపురం, శ్రీకాకుళం జిల్లా

Nursery to 5th Class CBSE SYLLABUS
6th to 10th Class A.P STATE SYLLABUS
2nd to 5th Class OLYMPIAD PROGRAM
6th to 9th Class IIT, NEET, MAT Foundation Course

A part of academic syllabus
Karatte Classes
Bharat Scouts & Guides Classes
Abacus Classes
Lab & Library Facilities
Digital Classes
SOF (NSO, IMO) Competitive Exams
Communication Classes
Physical Activities
YOGA Classes
Annual Sports Meet
Field Trips
Personality Development Classes

అడ్మిషన్లు జరుగుచున్నవి

అడ్మిషన్లుకై సంప్రదించండి :

లక్ష్య సాధనకు... ఉజ్వల భవిష్యత్ కొరకు ఎంచుకున్న ఏకైక మార్గం... మీ SVRK

SVRK జూనియర్ కాలేజ్

2013
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
ఎం.ఎం.కోర్టుదగ్గర, గోపినాధపురం, టెక్కలి - 532201
అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న కళాశాల
విద్యార్థుల కలల తొలిమెట్టు - SVRK గెలుపుకు గట్టిపట్టు
అందిస్తున్న కోర్సులు
MPC, BiPC, HEC, CEC, MEC, (EM& TM)

ప్రిన్సిపాల్
మెట్ట మోహనరావు
ఫోన్: 9705593055

కరస్పాండెంట్
అన్నెపు ఉమామహేశ్వరరావు
ఫోన్: 8106020502

శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు

మీ.. శ్రేయోభిలాషి
నరసన్నపేట

గత 37 సంవత్సరాల గా పూండి ఉద్దాన ప్రాంతంలో విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో నూతన పద్ధతులతో విద్యా బోధన చేస్తూ ప్రతి సం॥ 10వ తరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న విద్యాసంస్థ

వివేకానంద - భారతి విద్యా సంస్థలు

Nursery to Xth Class (EM)
పూండి - గోవిందపురం, వజ్రపుకొత్తూరు మండలం

10వ తరగతి 2024 2025 పరీక్షల ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మా విద్యా కుసుమాలు

పైల పవన్ H.No. 2501132052 592/600
పుచ్చ సందుజ H.No. 2501132254 578/600
జి. సంజన H.No. 2501132118 560/600
H.No. 2501132140 551/600
H.No. 2501132236 527/600
H.No. 2501132216 525/600
H.No. 2501132024 523/600
H.No. 2501132255 516/600
డి. లావణ్య H.No. 2501132042 515/600
H.No. 2501132110 506/600
H.No. 2501132208 505/600

అడ్మిషన్లు ప్రారంభం
- క్రమశిక్షణతో కూడిన విద్య
- ఈ విద్యాసంవత్సరం నుండి IIT కోర్సులు ప్రారంభం
- స్పోకెన్ ఇంగ్లీష్ కొరకు ప్రత్యేక తరగతులు

బస్సులసౌకర్యం కలదు
ప్రిన్సిపాల్: డి. వనజనాభం మరియు ఉపాధ్యాయ సిబ్బంది
పేరాడ సోమేశ్వరరావు కరస్పాండెంట్, సెల్: 9440119822

గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్

నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం)
1-5th Class Abacus & English Communication 3-5th Olympiad Courses 6-10th IIT Foundation Courses

590 2023-24 సంవత్సరంలో
587 2023-24 సంవత్సరంలో
Now... Equivalent to Corporate Education in NARASANNAPETA
2024-25 విద్యా సంవత్సరం SSC పరీక్షల్లో 100 % శాతం ఉత్తీర్ణత
పేటలో ప్రథమంగా... LUCIDA HANDWRTING ను ప్రవేశపెట్టి విద్యార్థుల చేతిరాతలో విజయం సాధించాం
582 కలగ ఉదయ్
582 బడేజన శ్రీవిద్య
అడ్మిషన్లు జరుగుచున్నవి
550 మార్కులు పైబడిన విద్యార్థుల సంఖ్య: 15
500 మార్కులు పైబడిన విద్యార్థుల సంఖ్య: 24
08942 - 277899

పాఠశాలల కుదింపునకే విద్యారంగ సంస్కరణలు

ప్రభుత్వాలు మారితేనేం అప్పటివరకు ఉన్న సంస్కరణలను వేగవంతం చేయడమే నేటి పాలకుల లక్ష్యం. గతంలో ఉపాధ్యాయుల కుదింపునకు, నేడు ఏకంగా పాఠశాలల క్లస్టరైజేషన్ (కేంద్రీకృతం)కు సిద్ధమౌతున్నారు. రకరకాల పాఠశాలల పేరుతో పాఠశాలలు, టీచర్ల కుదింపు ప్రస్తుతం జరుగనున్నది. ఈ కుదింపు గ్రామాలలో ప్రాథమిక విద్యా వ్యవస్థ లేకుండా చేయనున్నది. ఈ సంస్కరణలకు సంబంధించి ప్రజలను గాని, విద్యార్థులను గాని, టీచర్లను గాని అడగలేదు. మరి ఎందుకు చేస్తున్నట్లు.?

ఎందుకంటే?

పాఠశాలల విలీనం వల్ల టీచర్ల సంఖ్యను తగ్గించవచ్చు. పాఠశాలల సంఖ్యను తగ్గించవచ్చు. బడ్జెట్లో కేటాయింపులు తగ్గించవచ్చు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరడానికి, చదవడానికి సుముఖత లేకుండా చేసే విధానాలను ఎంపిక చేసి నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) అమలును సంపూర్ణం చేయనుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల సైజును తగ్గించనుంది. అందుకే అనేక రకాల పాఠశాలలను తీసుకొచ్చింది. ప్రభుత్వ విద్యారంగాన్ని అతలాకుతలం చేసిన 117 జిఒను రద్దు చేయాలని అడిగితే, రద్దు చేస్తున్నట్లు ప్రకటిస్తూ దానికంటే అసంబద్ధ విధానాలు కలిగిన అంశాలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయనుంది. రాష్ట్ర విద్యారంగంలో సంక్షోభం తీవ్రం అవుతుందని ఈ ఏడాది విద్యాసంవత్సరం నుండి అమలు చేస్తున్న నిర్ణయాలు తెలియచేస్తున్నాయి.

ఫౌండేషన్ స్కూళ్ల పేరుతో అనేక గ్రామాలలో 3,4,5 తరగతులను లేకుండా చేయడం. దీనివలన ప్రాథమిక పాఠశాల వ్యవస్థ రద్దు కాబడుతుంది. తొమ్మిది రకాల పాఠశాలల పేరుతో వ్యవస్థలో మార్పు చేస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే గందరగోళంగా ఉంది. శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు (పి.పి1, పి.పి2), ఫౌండేషన్ స్కూళ్లు (పి.పి1, పి.పి2, ఒకటి, రెండు తరగతులు), బేసిక్ ప్రైమరీ స్కూళ్లు (పి.పి1, పి.పి2, 1 నుంచి 5 తరగతులు), మోడల్ ప్రైమరీ స్కూళ్లు (పి.పి1, పి.పి2, 1 నుంచి 8 తరగతులు), ప్రాథమికోన్నత పాఠశాలలు (6 నుంచి 10 తరగతులు), ఉన్నత పాఠశాలలు (1-10 తరగతులు), హైస్కూల్ ప్లస్ (6-12 తరగతులు), హైస్కూల్ ప్లస్ (1-12 తరగతులు). ఈ దొంతరల పాఠశాలలను 2025-26 విద్యా సంవత్సరంలో అమలు చేయనున్నారు.

ఈ దొంతర పాఠశాలలు ఎక్కడ నుండి వచ్చాయి అంటే నూతన జాతీయ విద్యా విధానం ప్రతిపాదనలలో భాగమే. ఈ రకమైన పాఠశాలల నిర్వహణ నష్టమా, లాభమా? అని పరిశీలిస్తే, మన రాష్ట్ర విద్యా రంగానికి కచ్చితంగా నష్టమేనని చెప్పొచ్చు. గత అనుభవాలు అలా ఉన్నాయి మరి. 3, 4, 5 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసినపుడు లక్షలాది మంది పిల్లలు ప్రయివేటు పాఠశాలల్లో చేరారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి పిల్లలు తరలిపోతుంటే మన విధానాలు సరైనవా, కాదా? అనే సమీక్ష కూడా చేసే స్థితిలో లేదు ప్రభుత్వం. ఎందుకు లేరంటే గత ప్రభుత్వ బాటలోనే నేటి పాలకులు ఎన్ఇపిని అమలు చేసేందుకు, వేగం పెంచడానికి పూనుకున్నారు గనుక. పైగా ఎపి విద్యా హక్కు చట్టంలో ఉన్న అంశాలు కూడా కనుమరుగు అవబోతున్నాయి. ప్రభుత్వ విద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేందుకు పాలకులు సుముఖంగా లేరు. ప్రభుత్వ విద్యపై పెట్టే ఖర్చుకు లెక్కలు వేసి మనకేం లాభమని చర్చిస్తున్నారు. కనుక డౌన్ సైజ్ ఎలా చేయాలా అని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అలా వచ్చినవే ఈ 9 రకాల పాఠశాలలు. అంగన్వాడీ పిల్లలతో కలిపి 1,2 తరగతులకు చదువంట. 1 నుండి 10వ తరగతి వరకు ఒక రకమంట. మోడల్ ప్రైమరీ స్కూళ్ల పేరుతో బేసిక్ ప్రైమరీ పాఠశాలల నుండి 3,4,5 తరగతులను తరలించడం. వీటి కారణంగా విద్యారంగంపై నమ్మకం తగ్గిపోతుంది. ఎప్పటి వలె 1 నుండి 5 తరగతుల ప్రాథమిక పాఠశాలలు, 1 నుండి 8 వరకు ప్రాథమికోన్నత పాఠశాలలు, 6 నుండి 10 వరకు ఉన్నత పాఠశాలలుగా నిర్వహించే ఈ వ్యవస్థను ఎందుకు మారుస్తున్నారు? ఇదే ఎన్ఇపి అమలు. ఇది ఒక సామాజిక విభజనకు దారితీస్తుంది. ఈ మధ్యన క్లస్టర్ స్కూల్ కాంప్లెక్సులను ఏర్పాటు చేశారు. కొన్ని అధికారాలు ఇచ్చారు. కొత్త విధానం ప్రకారం స్కూల్ కాంప్లెక్సు విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి లెక్కిస్తారు. అందుకే సంస్కరణల్లో మిగులు టీచర్లను క్లస్టరు స్కూల్ కాంప్లెక్సులకు పంపుతారు. ఉపాధ్యాయుడు పాఠశాలకు చెందిన వారిగాకాక స్కూల్ కాంప్లెక్సుకు చెందిన వారిగా మారి, ఆ కాంప్లెక్సు పరిధిలో అన్ని పాఠశాలలకు బోధించడానికి వెళ్లవలసి వస్తుంది. పైగా ఈ తొమ్మిది రకాల పాఠశాలల వ్యవస్థ టీచర్ల మిగులు భారీగా చూపుతుంది. ఇప్పుడు ప్రస్తుతం ఇదే జరగబోతోంది.

ఎన్ఇపిలో భాగమే రేషనలైజేషన్

టీచర్ల రేషనలైజేషన్ గతంలో చేశారు. ఇప్పుడు నూతన అంశం పాఠశాలల రేషనలైజేషన్. ఈ కోణం నుండే 9 రకాల స్కూళ్ల ఏర్పాటు. ఇన్ని పాఠశాలల మనుగడ ఎలాగూ ఉండదని తెలిసే ప్రభుత్వం కావాలని చేస్తున్నది. ఫలితంగా ఊరికి ఒక పాఠశాల మిగులుతుంది. కొన్నాళ్లకు మండలానికి కేంద్రీకరించబడతాయి. ఇదే ఎన్ఇపి చెప్పింది. దీని అమలు కోసమే ఈ సంస్కరణలు. పిల్లలు పెరిగితే టీచర్లు పెరుగుతారు. పిల్లలు తగ్గితే టీచర్లు తగ్గుతారనేది రేషనలైజేషన్ ప్రాథమిక సూత్రం. ఈ వాదన వినడానికి బాగానే ఉంటుంది. కానీ పిల్లలు తగ్గారని మరల టీచర్ల సంఖ్య తగ్గుతుంది. దీనివలన పిల్లల సంఖ్య తగ్గుతుందే గాని పెరగదు. ఫలితంగా రెండు లేదా మూడు రేషనలైజేషన్లకు పాఠశాలలు మూతపడతాయి. ఇప్పుడు జరుగుతున్నది ఇదే. 60 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉంటే, ఏ కారణంతోనైనా ఇద్దరు పిల్లలు తగ్గితే మరలా ఇద్దరు టీచర్లు ఉంటారు. ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నారు గనుక మా పిల్లలకు ఇక్కడైతే చదువు రాదని వారిని వేరే స్కూల్కి (ప్రయివేటు) పంపుతారు. మరల పిల్లలు తగ్గుతారు. టీచర్లనూ తగ్గిస్తారు. ఇదంతా ప్రైవేటు వారికోసమే.

ప్రభుత్వ ప్రోత్సాహంతోనే ఈ చర్యలు

పాఠశాలల మూసివేత, టీచర్ పోస్టులు రద్దు లక్ష్యంగా హేతుబద్ధీకరణ ప్రక్రియ సాగుతున్నది. ప్రస్తుతం అమలు చేస్తున్న ఈ రేషనలైజేషన్ ప్రక్రియలో ఉన్న మరో ప్రమాదం ఏమంటే బడిలో పిల్లల సంఖ్య పెరగడం, తగ్గడం అనేది కేవలం ఉపాధ్యాయునిపై ఉన్న విశ్వాసమని, టీచర్లకు సంబంధించిన విషయమని ప్రచారం చేస్తున్నది. వాస్తవానికి ఈ అంశం ప్రభుత్వం, విద్యా శాఖల విశ్వసనీయతకు సంబంధించినది. ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యా వ్యాపారం బాగా జరుగుతున్న రాష్ట్రం మనది. ప్రభుత్వం పాఠశాలలను సంక్షోభం నుండి బయటకు తీసుకు రావాలని ప్రయత్నం ఎందుకు చేయరంటే విద్యా వ్యాపారం మార్కెట్లో తగ్గిపోతుంది. ఇంకా సమాధానం చెప్పాల్సి వస్తే కామన్ స్కూల్ సిస్టమ్ పెట్టాలి.

ఇటువంటి విధానాలు పాలకులు అమలు చేయగలరా.?

అలాగే రేషనలైజేషన్ ప్రభుత్వ బడులకు మాత్రమే ఉండి, ప్రయివేటు బడులకు లేకపోవడం, ప్రభుత్వ బడులలో టీచర్ పోస్టులు రద్దు కావడం, ఎటువంటి నియంత్రణ లేకుండా ప్రయివేటు బడులను వదిలి వేయడం వల్ల ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలోకి నెట్టబడుతుంది. ప్రభుత్వ బడులను కాపాడుకోవాలనే శక్తులు ప్రభుత్వ బడులలో సౌకర్యాలతో పాటు, టీచర్ పోస్టులను కాపాడుకోవడానికి, మరోవైపు ప్రయివేటుబడులపై నియంత్రణ లక్ష్యంగా ఉద్యమించకపోతే ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క బడిని మాత్రమే ఉంచుతుంది. అదే ప్రయివేటు బడి. రేషనలైజేషన్ అంతిమ లక్ష్యం కూడా అదే. ఏ వర్గాల పిల్లలు ప్రభుత్వ బడులలో చదువుతున్నారో ఆ ప్రజానీకంతో సంస్కరణలపై ప్రతిఘటనకు విశాల ఉద్యమంతో కదలాలి.

- కె.విజయగౌరి,
యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు

కెజిబివిల్లో కార్పొరేట్ ప్రమాణాలు

- **విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ**
- **పేద విద్యార్థినులకు దిక్సూచిగా నిలుస్తున్న విద్యాలయాలు**
- **ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా పది, ఇంటర్ ఫలితాలు**

అవి అనాథ పిల్లల కోసం ఏర్పాటు చేసిన విద్యాసంస్థలు. ఇంటింటికీ వెళ్లి పాఠశాలల్లో చేరాలని కోరే స్థాయి నుంచి నేడు సీటు కోసం ఎమ్మెల్యేలు సిఫార్సు చేసే స్థాయికి వెళ్లిన విద్యాసంస్థలు. రూ.లక్షలు పెట్టి ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువును కొనుక్కొంటున్నారు. అలాంటి పరిస్థితుల్లో నేడు పైసా ఖర్చు లేకుండా కేవలం విద్యాలయాల్లో చేరితే చాలు.., ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల స్థాయిలో విద్యను అందిస్తున్న పాఠశాలలు ఏమైనా ఉన్నాయా? అంటే అవి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలని గర్వంగా చెప్పకోవచ్చు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం జిల్లాలో 25 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. 2005లో ఏడు మండలాల్లో ఏర్పడిన కెజిబివిలు.. నేడు 30 మండలాలకు విస్తరించాయి. మొదట వందల మందితో పదో తరగతి వరకు ప్రారంభమైన ఈ విద్యాసంస్థలు.. 2008 నుంచి ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందిస్తున్నాయి. వందల మందితో ఉన్న విద్యాసంస్థలు నేడు వేలాది మందితో నడుస్తున్నాయి. ప్రతి విద్యాలయంలో 350 నుంచి 500 మంది వరకు విద్యార్థినులు ఉన్నారు. చివరికి 2025కి వచ్చేటప్పటికి కెజిబివిలో సీటు కోసం ఎమ్మెల్యేలు, ఎంపిలు సిఫార్సు చేస్తే తప్ప సీటు దక్కే పరిస్థితి లేకుండా పోయింది. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నేడు ప్రభుత్వ విద్యాసంస్థలైన కెజిబివిలు తయారయ్యాయి. 5154 మంది విద్యార్థులతో ఈ సంస్థలు నడుస్తున్నాయి.

పొందూరు కెజిబివి

ఫలితాల్లో సత్తా..

ఏటా రూ.20 వేల నుంచి రూ.లక్ష వరకు డబ్బులు కట్టి చదివితే తప్ప పదో తరగతిలో 500 మార్కులు, ఇంటర్లో 900 మార్కులు దాటే పరిస్థితి లేదు. కానీ కెజిబివిలో పరిస్థితి భిన్నం. పైసా లేకుండా పేదరికమే అర్హతగా చేరి కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులతో సమానంగా అక్కడి విద్యార్థులు మార్కులు సాధిస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో వచ్చిన ఫలితాలే అందుకు నిదర్శనం. పదో తరగతిలో 2023-24లో 95 శాతం, 2024-25లో 91 శాతం, ఇంటర్ మొదటి సంవత్సరం 2023-24లో 72.49 శాతం, 2024-25లో 76 శాతం, ద్వితీయ ఇంటర్లో 2023-24లో 80 శాతం, 2024-25లో 79 శాతం ఫలితాలు సాధించాయి.

ఇంటి వాతావరణం మరిపించేలా...

పాఠశాలలకు వెళ్తే ఇంటికి వెళ్లాలనే ఆలోచన రాకుండా ఉండేలా కెజిబివిల వాతావరణం ఉంది. సుందరమైన తరగతి గదులు, ఫర్నీచర్, విద్యుత్తు సౌకర్యం, చుట్టూ పచ్చదనం, క్రీడా మైదానం, ల్యాబ్లు, లైబ్రరీ వంటి సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు కంప్యూటర్ తరగతులు నిర్వహిస్తున్నారు.

24 గంటల పర్యవేక్షణ

కెజిబివిల్లో అందరూ విద్యార్థినులు కావడంతో 24 గంటలూ ఉపాధ్యాయులు, సిబ్బంది పర్యవేక్షణ ఉంటుంది. ప్రతి విద్యాలయానికి నైట్ వాచ్మెన్తోపాటు ఉపాధ్యాయులు వారం వారీగా షిఫ్టుల్లో ఉంటారు.

ఆరోగ్యకరమైన ఆహారం

కెజిబివిల్లో విద్యార్థినులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారు. ఉదయం టిఫిన్, గుడ్డు, వారంలో మూడు రోజులు మాంసాహార భోజనం, రోజూ గుడ్డు వంటి ఆహారాన్ని అందిస్తున్నారు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన వెంటనే స్నాక్స్ అందిస్తున్నారు. దీని కోసం కామటి, వంట మనుషుల కూడా ప్రతి పాఠశాలలో ఉన్నారు. ఏటా ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి, ఇంటర్వ్యూలు నిర్వహించి ఖాళీలు నింపుతున్నారు.

క్రీడల్లో మేటి

చదువుతోపాటు క్రీడల్లో కూడా కెజిబివి విద్యార్థినులు సత్తాచాటుతున్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో జిల్లాలోని పలు కెజిబివి విద్యార్థినులు పత కాలు సాధించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు.

విద్యను అందించడంలో రాజీలేదు

కెజిబివిల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో, సౌకర్యాలు కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదు. నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నాం. ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలల్లో చేరేందుకు పోటీ ఎక్కువగా ఉంది. అయినా అర్హులైన వారికి మాత్రమే సీట్లు లభిస్తాయి.

- రొణంకి శశిభూషణరావు,
ఎపిసి, సమగ్ర శిక్ష

ఉత్తమ విద్యకు చిరునామా.. 'శ్రీసాయి విద్యామందిర్'

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లాలో ఉన్నత విలువలు, క్రమ శిక్షణతో కూడిన, పేద, మధ్యతరగతి తల్లిదండ్రులకు కూడా అందుబాటులో నేటి పోటీ ప్రపంచానికి అణుగుణంగా విద్యార్థులను కూడా చదివించుకునేందుకు అందుబాటులో ఉన్న విద్యాసంస్థలు ఏవైనా ఉన్నాయా అని ఆలోచిస్తే ప్రతి ఒక్కరి నోటా ముందుగా వినిపించేది మన లక్ష్మణరావు మాస్టార్, లక్ష్మి మేడం పర్యవేక్షణలో పిఎన్ కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ సాయి విద్యా మందిర్ స్మార్ట్ స్కూల్ అని టక్కున చెబుతారు. నేటికి 25 విద్యా సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న ఈ విద్య అనే సరస్వతీ నిలయంపై ప్రజాశక్తి పాఠకుల కోసం మా పరిశీలనలో కొన్ని వాస్తవాలు మీ ముందుకు తెచ్చే ప్రయత్నం.

1999లో స్థానిక పిఎన్ కాలనీలో గల శ్రీ నారాయణ తిరుమల ప్రధాన అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసాచార్యులు, లక్ష్మణరావు మాస్టార్, ఫరీద్ పేటకు చెందిన బొడ్డేపల్లి జగన్నాథరావు (విశ్రాంత బోటనీ ప్రొఫెసర్, ఆర్ట్స్ కాలేజ్), అలాగే ఆయన మొదటి టీచింగ్ ప్రారంభించిన గురువు వప్పంగికి చెందిన గంటి సూర్యారావు మాస్టార్‌ల మహోన్నత ఆశయంతో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి చిన్నారులతో కేవలం 18 మంది విద్యార్థులతో అంకురార్పణ చేసిన శ్రీ సాయి శిశుమందిర్ ఈనాడు శ్రీసాయి విద్యా మందిర్ స్మార్ట్ స్కూల్ అనే ఒక ఫలప్రదమైన వృక్షంగా రూపాంతరం చెంది నేడు సుమారు 1000 మందికి పైబడి విద్యార్థులు, సుమారు 70 మందికి పైబడి సిబ్బందితో తన 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని రజతోత్సవ సంరంభానికి సిద్ధమవుతూ విజయ పథంలో దూసుకుపోతూ చదువు అంటే కేవలం మార్కులు, ర్యాంకులు కాదు. వ్యక్తిత్వ వికాసం, విలువలతో కూడిన జ్ఞాన సముపార్జన అత్యంత అవసరమని గుర్తించి అందుకనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యా ప్రణాళికలను యాజమాన్యం, ఉపాధ్యాయ, కార్యాలయ సిబ్బంది సమష్టి కృషితో అమలు చేస్తూ విద్యను ఒక వ్యాపారవనరుగా, పెట్టుబడి పెట్టి లాభాలు ఆర్జించే ఒక ఫ్యాక్టరీగా మార్చేస్తూ ప్రైవేట్ విద్యా అంటే ఒక అందని ద్రాక్షలా తయారైన ప్రస్తుత రోజుల్లో వాటికి భిన్నంగా నామ మాత్రపు ఫీజులతో నిరు పేద, మధ్య తరగతి విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యానందిస్తూ ఇంకా అవసరం అనుకుంటే అనాథ పిల్లలకు రాయితీలు, పూర్తి మినహాయింపులు కూడా ఇస్తూ అటువంటి విద్యార్థులను అత్యంత ఉన్నత ఉద్యోగాలు పొందే స్థాయిని కల్పిస్తున్నారు లక్ష్మణరావు మాస్టార్.

శ్రీసాయి విద్యా మందిర్ స్కూల్

విద్యకు నిర్వచనం వీరి మాటల్లోనే...

మా గురువు, విశ్రాంత డిఇఒ బలివాడ మల్లేశ్వరరావు, ప్రస్తుత డిఇఒ తిరుమల చైతన్య, డిప్యూటీ డిఇఒ విజయకుమారి వారివారి అనుభవాలతో వారు చాలా సందర్భాల్లో చెప్పినట్టు శిక్షణ పొందిన ప్రతి ఉపాధ్యాయుడూ తను నేర్చుకున్న ప్రతి అంశం, క్లాస్ రూమ్ సిట్యుయేషన్‌లోకి సందర్భానుసారం జొప్పించి పాఠ్యాంశాల బోధన సాగిస్తే అటు గురువుకు, ఇటు విద్యార్థికి ఎటువంటి ఒత్తిడి లేకుండా చిన్నారుల మనోభావాలు అర్థం చేసుకుని కొనసాగించేదే నిజమైన విద్య నిజాయితీతో కూడిన విజయం. అది ప్రైవేట్ విద్యాలయం అయినా ప్రభుత్వ విద్యాలయం అయినా.. ఇలాంటి శిక్షణతో కూడిన జ్ఞానం, విజ్ఞానం అందించడమే తమ దృష్టిలో విద్యా అంటే. అంతేగాని గురువులుగా మనమే అనేక అడ్డదార్లు తొక్కుతూ తల్లిదండ్రులను విద్యార్థి లోకాన్ని కూడా అటువంటి అపసవ్య దారిలోకి జొప్పించి ర్యాంకులు అని మార్కులని ప్రకటించుకుని ఒకరకమైన హిప్నాటిజం భ్రమలోకి తల్లిదండ్రులను నెట్టేస్తూ పాపం విద్యార్థులు ఎంతో ఒత్తిడికి మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారు. ఇది రానున్న రోజుల్లో ఒక పెద్ద పెను ప్రమాదానికి దారి తీస్తుందనడంలో అతిశయోక్తి లేదు. కనుక తల్లిదండ్రులే వారి స్వీయమైండ్‌తో ఆలోచించి పిల్లల మనోభావాలు గుర్తించి సరైన నిర్ణయం తీసుకోవాలి.

లక్ష్మణరావు మాస్టారు ప్రత్యేకత

శ్రీకాకుళం జిల్లా ప్రయివేటు పాఠశాలల సంఘానికి అధ్యక్షులుగా, రాష్ట్ర బాడీ విధాన నిర్ణయ ముఖ్యులలో ఒకరిగా ఇంకా ఎన్నెన్నో గౌరవ హోదాల్లో ఉన్నా సరే నిరంతరం ఒదిగి ఉండే లక్ష్మణరావు మాస్టారి ప్రస్థానం చెప్పడం అనితరం సాధ్యం. మాస్టారుది ఒక సర్వ సాధారణ నిరుపేద రైతు కూలి నేపథ్యం. కోటబొమ్మాళి మండలం దుప్పలపాడు అనే ఒక మారుమూల కుగ్రామం. 1998లో డిఎస్‌సికి సెలెక్ట్ అయ్యి కూడా ఉద్యోగ నియామకం సమయంలో నాటి ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగం చేజారింది. ఆ చేజారడం ఈరోజు ఒక విలువలతో కూడిన శ్రీ సాయి విద్యా మందిర్ స్మార్ట్ స్కూల్ అనే విద్యాలయ స్థాపనకు నాంది అయింది. ఇక్కడి నుంచి చదువుకుని వెళ్లిన విద్యార్థులు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. క్రమశిక్షణ, నమ్మకం ఆత్మవిశ్వాసంతో కూడిన సున్నిత నిర్వహణ, ఆధ్యాత్మిక విలువలతో కూడిన బోధనతో పాటే నిరంతరం విద్యార్థి విషయమై పర్యవేక్షణ అన్నది ఈ విద్యాలయ ప్రత్యేకత, విశిష్ట లక్షణం. అదే ఈ సంస్థ ఎదుగులకు, అనితర సాధ్యమైన ఫలితాల సాధనకు విజయ పరంపరకు సోపానం. ప్రతిఏడాది విడుదలవుతున్న పదోతరగతి ఫలితాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఒక మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. ఇక్కడి నుంచి పదోతరగతికి హాజరైన విద్యార్థులంతా ప్రథమశ్రేణిలో శతశాతం ఉత్తీర్ణత సాధిస్తూ 600 మార్కులకు 594 మార్కులతో పాఠశాల టాప్‌గా జిల్లాకు మకుటాయమానంగా నిలిచారు. పి.ఎన్.కాలనీ ఏడో లైన్‌లో చిన్న రేకుల షెడ్డులో ప్రారంభమైన పాఠశాల విజ్ఞానాన్ని సముపార్జించడం, వికాస గతులను విస్తరించడం, విద్యార్థుల నడవడిని తీర్చిదిద్దుతూ బోధన, నమ్మిన విలువలను ఆచరించడం, ఆదర్శనీయం అనుకున్నవి ఎళ్లవేళలా నలుగురికీ చాటిచెప్పే విధంగా నిరూపించడం శ్రీసాయి విద్యామందిర్ స్మార్ట్ స్కూల్ ప్రత్యేకతలు. ఓ సాధారణ స్థాయి విద్యార్థిని సైతం నిరంతర పర్యవేక్షణలో ఉన్నత స్థాయి విద్యార్థితో పోటీపడే విధంగా తీర్చిదిద్దడం ఈ పాఠశాలకే సాధ్యం. ముఖ్యంగా ఒత్తిడి ఉండదు. తల్లిదండ్రులను తలపించే విధంగా ప్రతి విద్యార్థి విషయంలో కేరింగ్ ఉంటుంది. పేరెంట్ ఫ్రెండ్లీగా ఉంటూ అనునిత్యం పేరెంట్స్‌కి అందుబాటులో ఉంటుంది. బోధన అంతా నిష్ణాతులైన అనుభవజ్ఞులైన సిబ్బందితోనే సాగుతుంది. ఆత్మవిశ్వాసానికి ప్రతీకలుగా నిలిచే విద్యార్థులుగా ఈ ప్రాంగణం నుంచి వెళ్లిన వారు భవిష్యత్ కాలాన మరింతగా రాణించి, తమపై తల్లిదండ్రులు, గురువులు ఉంచిన నమ్మకానికి నిదర్శనమై నిలుస్తుండడం అభినందనీయం.

1998 డిఎస్‌సికి ఎంపికై కూడా ఉద్యోగం చేజారడంతో ఇంకా వెనుదిరిగి చూడక 27 సంవత్సరాల వయసులోనే బూరగాపు లక్ష్మణరావు మాస్టారు తన గురువు బలివాడ మల్లేశ్వరరావు ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో ప్రారంభించిన ఈ పాఠశాల ఎందరినో ఉన్నత విలువలు కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ. ఎందరో నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తూ కొంతమంది నిరుద్యోగులకు జీవనోపాధి ఇవ్వడం తనకెంతో ఆనందంగా ఉందంటున్నారు లక్ష్మణరావు మాస్టర్. ధర్మం, న్యాయంగా బతుకుని నీద్వారా కొంత మందిని అదే మార్గంలో బతికించు అనేదే తన మోటో అని చెబుతారు. ఉపాధ్యాయుడు విద్యార్థికి ఆదర్శంగా ఉంటేనే పిల్లల నడవడిని కూడా నిబద్ధతతో తీర్చిదిద్దగలరని చెబుతారు. నిబద్ధతకు ప్రాధాన్యం ఇస్తూ, పాఠశాల నిర్వహణలో సమయపాలన, అలానే విద్యార్థుల అభ్యసన ప్రగతి అన్నవి ఎప్పటికిప్పుడు చూస్తూ మరెందరో వికాసానికి బాధ్యత వహించడమన్నది తల్లిదండ్రుల పుణ్యఫలంగా భావిస్తున్నాన న్నారాయన. ఉద్యోగం పొందడం కంటే ఉన్నతోద్యోగులను, ఉన్నత వ్యక్తులను తీర్చిదిద్దే ఓ ఛాంపియన్స్ కర్మాగారాన్ని రూపొందించాలన్నది మాస్టారి సంకల్పం.

శాంతి, లక్ష్మణరావులకు అవార్డు అందజేస్తున్న సెర్ట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి (ఫైల్)

గురువుల బాటలోనే...

ఓ మారుమూల గ్రామం నుంచి వచ్చిన నేను ఈ స్థితిలో ఉన్నానంటే అందుకు కారణం నా తల్లిదండ్రులు, మా పెద్దన్నయ్య. ఇంకా ఎందరో గురువులు. వారంతా నా ఉన్నతి కోరారు. నేను అందుకు అనుగుణంగా శ్రమించాను. నా గురువులు నాలాంటి వారినెందరినో సమాజానికి అందించి ఉపాధ్యాయ వృత్తికో ఔన్నత్యం తెచ్చారు. వారి బాటలో నే ఇవాళ నేనూ, నాతో సహా మా సిబ్బంది కొనసాగుతున్నాము. మా అందరి ఉన్నతికీ నిరంతరం తోడ్పాటు అందించే సిబ్బందికి, తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు, పి.ఎన్.కాలనీ పరిసర వాసులకు ఈ నూతన విద్యాసంవత్సర ఆరంభ వేళ శుభాకాంక్షలు. **- బూరగాపు లక్ష్మణరావు మాస్టారు, శ్రీసాయి విద్యా సంస్థల అధినేత**

దూర విద్యకు కేరాఫ్ 'రాఘవేంద్ర'

ప్రజాశక్తి- శ్రీకాకుళం

డాక్టర్ గుంటుకు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర కాలేజ్ పేరుతో డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను 1997 నుంచి ఇప్పటికీ దాదాపుగా 28 ఏళ్లు శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నారు. ఈ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యా విధానంలో అనేకమంది విద్యార్థిని, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు సరైన మార్గంలో సరైన డిగ్రీలను ఇచ్చి ఉన్నారు. ఇప్పటికీ దాదాపుగా 30 వేలుపైగా విద్యార్థిని, విద్యార్థులకు, ఉద్యోగులకు వారు ఇచ్చే సర్టిఫికెట్ ఆధారంగా ప్రమోషన్ పొందియున్నారు. వారి వద్దకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు సరైన గైడెన్స్ ఇస్తూ వారికి ఏది అవసరమో దానిని మార్గ నిర్దేశం చేస్తున్నారు. రెగ్యులర్ విధానంలో చదివి పాసవ్వలేని వాళ్లకి దూర విద్యా విధానంలో గవర్నమెంట్ యూని వర్సిటీలలో అడ్మిషన్ చేర్పించి వారు పాస్ అయ్యేలా సెలవు రోజుల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ వారి వద్దకు వచ్చిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులను, ఉద్యోగులు డిగ్రీ పొందేలా కృషి చేస్తున్నారు.

ప్రస్తుతం డిస్టెన్స్ ఎడ్యు కేషన్ సెంటర్

శ్రీకాకుళం ఇల్లిసిపురంలో ఉంది.

కోర్సులు..

డైరెక్ట్ టెన్త్, ఇంటర్ వన్ సిటింగ్, డిగ్రీలో బిఎ, బికామ్, బి ఎస్‌సి, బిబిఎ, బి.ఎల్ ఐ. ఎస్ సి, పిజి, ఎంఎ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంబిఎ, ఎంసిఎ, ఎంఎల్ఐ ఎస్‌సి వంటి కోర్సులున్నాయి. జాయిన్ కావలసినవారు అడ్మిషన్లకు సంప్రదించ గలరు. ఫోన్ నెంబర్: 73860 76307,92466 66681.

విద్యారంగంలో ధ్రువతార 'న్యూ సెంట్రల్ స్కూల్'

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరంలోని స్థానిక పిఎన్ కాలనీలో గల న్యూ సెంట్రల్ స్కూల్ గత 31 ఏళ్లుగా విలువలతో కూడిన విద్యను అతి తక్కువ ఫీజుతోనే అందిస్తూ, విద్యారంగంలో ధ్రువతారగా వెలుగు తుంది. అంతేకాకుండా ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 592 మార్కులతో తన సత్తా చాటింది. పాఠశాల వ్యవస్థాపకులు జగన్మోహనరావు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్న ఆకాంక్షతో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ రమా కుమారి సారథ్యంలో... ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు నేతృత్వంలో... పాఠశాల డైరెక్టర్లు శ్రీకాంత్, శ్రీదేవిల వినూత్న ఆలోచనలకు అనుగుణంగా అత్యంత అనుభవం కలిగి, అత్యుత్తమ సామర్థ్యాలు గల ఉపాధ్యాయుల కృషితో పాఠశాల విద్యార్థుల పాలిట విజ్ఞాన నిలయంగా నిలుస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. అందుకు నిదర్శనమే గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో ఎస్‌ఎల్ చేతన్ 592, ఎస్ లాస్య 590, పి.సాయి వైష్ణవి 584, పి.శ్రీకీర్తి 583 మార్కులతో తమ ప్రతిభ చూపారు. 500 మార్కులు పైబడిన విద్యార్థులు 60 మందికిపైగా ఉన్నారనడం ఈ పాఠశాల కృషికి నిదర్శనం.

పాఠశాల ప్రత్యేకతలు:

విద్యలో వెనుకబడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ. అన్ని రకముల పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనేటట్లుగా ప్రత్యేక శిక్షణ. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడటం.

నైతిక విద్యకు ప్రాధాన్యత. క్రీడల్లో ఆసక్తిని కలిగించి తగిన తర్ఫీదునిచ్చుట. వ్యక్తిత్వ వికాసం, నృత్యం, సంగీతం వంటి రంగాల్లో ప్రత్యేక శిక్షణ.
స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ.
డ్రోన్ టెక్నాలజీ, ఎఐ రోబోటిక్స్, కంప్యూటర్ నాలెడ్జ్ ప్రాథమిక శిక్షణ
స్కూల్ బస్సు సౌకర్యం కలదు. బాలురకు హాస్టల్ సౌకర్యం కలదు.

అగ్రగామిలో 'నలంద'

నగరంలో గూనపాలెం వీధిలో ఉన్న నలంద స్కూల్ ఎల్‌కెజి నుండి పదో తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్నారు. గత 29 ఏళ్లుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, ఉత్తమ విలువలతో కూడిన విద్యాభివృద్ధికి పాటుపడుతున్న విద్యాసంస్థ. ఈ విద్యా సంవత్సరంలో ఎస్.కార్తీక్ 587, జి.వర్షిత 575, పి.రేవంత్ 565 ఉత్తమ మార్కులు సాధించారు. 500 పైబడి 12 మంది విద్యార్థులు సాధించారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు అభినందనలు, సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కరస్పాండెంట్ ధన్యవాదాలు తెలిపారు.

మా స్కూలు ప్రత్యేకతలు

విశాలమైన తరగతి గదులు, ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణం.

ఆకర్షణీయమైన ప్రాంగణంలో నడపబడుతున్న విద్యాసంస్థ.

అపార అనుభవం గల డైరెక్టర్లు నిరంతర పర్యవేక్షణలో గత 29 ఏళ్ల నుంచి నడపబడుచున్న విద్యాసంస్థ.

గేమ్స్, డాన్స్, యోగా, మెడిటేషన్ మొదలగు curricular & extra curricular activities నిర్వహించుట.

పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు.

ఎల్‌కెజి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు బెస్ట్ అకాడమిక్ అవార్డ్స్ ప్రదానం.

అబకస్, మేథ్‌మెటిక్స్ అండ్ స్పెల్ బిఇఇలో ప్రత్యేక శిక్షణ.

అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్య నందించి సురక్షితంగా క్రమశిక్షణతో మీ పిల్లలకు శిక్షణ ఇవ్వడం మా ప్రత్యేకత.

నిబంధనలు తప్పనిసరి

టెక్కలి : విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందేనని టెక్కలి, పలాస డివిజన్ల ఉప విద్యాశాఖాధికారి పి. విలియమ్స్ అన్నారు. ప్రయివేట్ పాఠశాలలు నిబంధనలు తప్పుతున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకుంటేనే మంచిదన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే ప్రభుత్వ పాఠశాలలకు ఆందించే విద్యా కానుక కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు, కిట్స్, బ్యాగులు, ఇప్పటికే పాఠశాలలకు పంపించామన్నారు. ఈ ఏడాదీ పదో తరగతి ఫలితాల్లో ముందంజలో ఉండే విధంగా హెచ్‌ఎంలు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.